

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ చట్ట వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్నారు. నియంతృత్వ పాలనలో రాజ్యాంగబద్ధ సంస్థలన్నీ ధ్వంసం అవుతున్నాయి. అసమానతలను, వివక్షతను నిర్మూలించడానికి రూపొందించిన వ్యవస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం నిర్వీర్యం చేశారు. పౌర హక్కులకు భంగం కలిగిస్తూ చివరకు వాక్ స్వేచ్ఛను హరిస్తున్నారు.

- నారా చంద్రబాబునాయుడు


ఫేక్ లేఖ సృష్టికర్త సజ్జల భార్గవ్: వర్ల 4

డిసెంబర్ 4 నుంచి 22 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు 11

మహువా మొయిత్రాపై వేటుకు లోక్ సభ ఎథిక్స్ కమిటీ సిఫార్స్ 11


# మాట.. బాట!

## తెదేపా - జనసేన ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక



రెండు పార్టీల జేపీసీ సమావేశ వివరాలను వెల్లడించిన అచ్చెన్నాయుడు

- ఇకపై ప్రతి అంశంలోనూ రెండు పార్టీలు కలిసే ముందుకు!
- కలిసి సభల్లో ప్రసంగించనున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్
- రాష్ట్రానికి పట్టిన శని జగన్‌ను వదిలించడమే మా మొదటి టార్గెట్
- నియోజకవర్గాల్లో టీడీపీ-జనసేన ఆత్మీయ సమావేశాలు
- ఇక నుంచి 15 రోజులకోసారి సమన్వయ సమావేశం
- త్వరలో మేనిఫెస్టో కమిటీ భేటీ, ఉమ్మడిగా భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం
- కరువుపై ప్రజాక్షేత్రంలోకి

- మిగతా 2లో..

- స్కిల్ కేసు క్వాష్ పిటిషన్‌పై తీర్పు ఈ నెల 20 తరువాతే
- ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్‌పై తదుపరి విచారణ 30న
- ఈ నెల 12 నుంచి 19 వరకు కోర్టుకు వారాంతపు, దీపావళి సెలవులు

- మిగతా 3లో..



## ప్రజాప్రతినిధులపై కేసులు.. సుప్రీం కీలక ఆదేశాలు

- త్వరగా తేల్చేందుకు సీజే నేతృత్వంలో హైకోర్టుల్లో ప్రత్యేక బెంచ్‌లు
- పర్యవేక్షణ బాధ్యత హైకోర్టులదే
- వెబ్‌సైట్‌లో ఎప్పటికప్పుడు కేసుల వివరాలు
- తప్పనిసరైతేనే వాయిదాలు
- నేరం రుజువైతే ఎన్నికల్లో పోటీపై జీవితకాల నిషేధంపై పరిశీలన
- జగన్ కేసులు ఇకనైనా ముందుకు కదిలేనా?

4

## వైసీపీవి ఫేక్ ఎత్తుగడలు!

అప్రమత్తంగా ఉండాలన్న లోకేష్ 3



## మరోసారి జగనాసుర కౌగిలా..!?

- అధికార యంత్రాంగంతో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం
- ప్రజల డబ్బుతో అబద్ధాల రంగుల హరివిల్లు ముద్రించిన జగన్ రెడ్డి
- మాట తప్పకపోవడం.. మడమ తిప్పకపోవడం అభివృద్ధి సిద్ధాంతమటా!
- గ్రామాల్లో స్వయంపాలనను విధ్వంసం చేయడం.. గాంధీ మార్గం అనుసరించడమట!

3

# ఒకే మాట.. ఒకే బాట!

## తెదేపా - జనసేన ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక











(మొదటి పేజీ తరువాయి)

జనసేన ఇచ్చిన ఐదారు అంశాలను చేర్చి 17 నుండి టీడీపీ-జనసేన కలిసి ఉమ్మడిగా భవిష్యత్ గ్యారంటీ ప్రచారం నిర్వహిస్తాయని తెలిపారు. గత నెల 23న టీడీపీ - జనసేన సమన్వయ సమావేశం రాజ మహేంద్రవరంలో నిర్వహించాం.. ఇది రెండో సమా వేశం. దాదాపు మూడు గంటలపాటు అన్ని విషయాలపై చర్చించాం. హోటల్‌లో జరిగే చివరి సమావేశం ఇదే.ఇక నుండి ప్రతి 15రోజులకొక సమావేశం జరుగుతుంది. వచ్చే సమావేశాన్ని జనసేన కార్యాలయంలో, తర్వాత టీడీపీ కార్యాలయంలో నిర్వహిస్తాం.ఈ రోజు జరిగిన సమావేశంలో అనేక నిర్ణయాలు తీసుకున్నాం. మొదటిది.. రాష్ట్రస్థాయి నుండి గ్రామ స్థాయి వరకు టీడీపీ-జనసేన కలిసి పనిచేయాలని నిర్ణయించాం. చంద్రబాబు నాయుడుకు పూర్తిస్థాయి బెయిల్ వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే బహిరంగ సభల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి ప్రసంగిస్తారని అచ్చెన్నాయుడు తెలిపారు.

### 13న మేనిఫెస్టో కమిటీ సమావేశం

రెండు..పార్టీల్లోని అన్నిఅనుబంధ విభాగాలు కలిసి ఎక్కడున్నా కలిసి పనిచేస్తాయి. ఉమ్మడి జిల్లాను యూనిట్‌గా తీసుకుని ఇటీవల సమావేశాలు నిర్వహించాం. ఇప్పటికే భవిష్యత్ గ్యారంటీ పేరుతో తెదేపా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ మేనిఫెస్టోలో చేర్చాలని కొన్ని అంశాలను ఇచ్చారు.. వీటిని కూడా భవిష్యత్ గ్యారంటీలో చేర్చుతాం. రెండు పార్టీల నుండి ముగ్గురు నాయకుల చొప్పున తీసుకుని మేనిఫెస్టో కమిటీని ఏర్పాటుచేస్తాం. టీడీపీ నుండి యనమల రామకృష్ణుడు నాయకత్వంలో ముగ్గురు సభ్యులు ఉంటారు. రెండు పార్టీల మేనిఫెస్టో కమిటీలు ఈనెల 13న మొదటి సమావేశం జరుపుతాయి. 17నుండి టీడీపీ - జనసేన భవిష్యత్ గ్యారంటీ ద్వారా ప్రతి ఇంటికీ వెళ్తాయి. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు చాలా ఉన్నాయి. ఏపీ చరిత్రలో ఏనాడూ రాని కరువు వచ్చింది. వర్షపాతం తక్కువగా ఉండటం వల్ల తీవ్రమైన కరువు వచ్చింది. కానీ జగన్ మాత్రం కరువు లేదు, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని చెప్తున్నారు. దీనిపై ఉమ్మడి కార్యాచరణ రూపొందించి, రైతుల పక్షాన గట్టిగా పోరాడతాం. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి పరిహారం అందేవరకూ రెండుపార్టీలు పోరాడతాయి.బీమాను ప్రభుత్వం నిర్వీర్యం చేసింది.బీమా కంపెనీలకు డబ్బు లు కట్టకపోవడంతో రైతులకు బీమా రాలేదు. అందువల్ల ప్రభుత్వమే బీమా పరిహారం అందించాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

### అన్ని వర్గాలను చైతన్యం చేసేలా రౌండ్ టేబుల్ సమావేశాలు

రాష్ట్రంలో రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీసుతున్నారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలు, నిత్యవసర సరుకుల ధరలు, ఇసుకలో అక్రమాలను గుర్తించాం. రాష్ట్ర ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమాన్ని పట్టించుకోవటం లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై దమన కాండసాగుతోంది. చెప్పడానికి వీలులేనివిధంగా దాడులు చేస్తున్నారు. అన్ని వర్గాలను చైతన్యం చేసేందుకు సమావేశాలు నిర్వహిస్తాం. ఇందులో మొదటగా బీసీ రౌండ్ టేబుల్ సమావేశాలు పార్లమెంట్ వారీగా నిర్వహిస్తాం. పార్టీల సమావేశంలా కాకుండా.. బీసీ సంఘాలు, సంఘాల పెద్దలను ఈ సమావేశాలకు పిలిచి సమస్యలపై చర్చించాలని నిర్ణయం తీసుకున్నాం. ఓటర్ లిస్టులో ఇబ్బందులు ఉన్నాయి. దీనిపైనా రెండు పార్టీలు కలసి పనిచేస్తాయి. ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసీపీ చిత్తుగా ఓడుతుంది. అందుకే తెదేపా-జనసేన నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు తెదేపా-జనసేన శ్రేణులపై పెట్టిన అక్రమ కేసులపై త్వరలో న్యాయపోరాటం చేస్తాం. కేసుల వివరాలన్నీ సేకరించి న్యాయస్థానాల్లో ప్రభుత్వంపై పోరాటం చేస్తామని అచ్చెన్నాయుడు తెలిపారు.

### జగన్ పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యం

స్థానికసంస్థలు దేశానికే పట్టుకొమ్మలు. కానీ వాటిని నిర్వీర్యం చేశారు. పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన వేల కోట్ల నిధులను దోపిడీ దొంగల్లా మారి తినేస్తున్నారు.. దానిపైనా మాపోరాటం ఉంటుంది. స్థానిక సంస్థలను ఏవిధంగా బలోపేతం చేయాలో కూడా నిర్ణయం తీసుకుని ముందుకు వెళ్తాం. దిశా యాప్ ఒక బోగస్ యాప్. సీఎంగా ఉండి జగన్ పచ్చిగా అబద్ధాలు చెప్తున్నారు. దిశ చట్టం లేకుండానే యాప్ పెట్టి బలవంతంగా పీకమీద కత్తి పెట్టి యాప్ డౌన్లోడ్ చేసు కోవాలని ఒత్తిడి తెస్తున్నారు.

విజయ నగరంలో దిశ యాప్ ఫోనులో డౌన్‌లోడ్ చేసుకోలేదని ఓ సైనికుడిపై పోలీసులు దాడి చేశారు. ఉద్యోగస్తులకు కూడా చాలా సమస్యలు ఉన్నాయి. వాటిపైనా చర్చించాం. వీటిపై జేఏసీ తప్పకుండా పోరాటం చేస్తుంది. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ఇకనుంచి గవర్నర్‌ను కలవాలన్నా, ఢిల్లీ వెళ్లాలన్నా,ఎన్నికల కమిషన్‌ను కలవాలన్నా ప్రతి అంశంలోనూ రెండు పార్టీలు కలిసే వెళ్లాలని నిర్ణయించామని అచ్చెన్నాయుడు చెప్పారు.

### రోడ్ల దుస్థితిపై 18, 19 తేదీల్లో క్షేత్రస్థాయిలో ఆందోళన

లోకేష్ యువగళం పాదయాత్రలో యువత నుండి బాగా స్పందన వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చాక యువత నిర్వీర్య మైంది. నాలుగున్నరేళ్లుగా ఉద్యోగాలు లేక, నోటిఫికేషన్లు లేక యవత అల్లాడిపోతోంది.. దీనిపైనా త్వరలో కార్యక్రమం నిర్వహిస్తాం. ప్రజా సమస్యలపై ఇక కలిసే పోరాటం చేస్తాం. ఎటువంటి చిన్న సమస్యా లేకుండా రెండు పార్టీలు ముందుకు వెళ్తాయి. 18, 19 తేదీల్లో రోడ్ల దుస్థితిపై క్షేత్రస్థాయిలో ఆందోళన చేపడ తాం. మేనిఫెస్టో కమిటీ సమావేశమై ఏయే అంశాలు చేర్చాలో నిర్ణయించి, తర్వాత ఉమ్మడి మేనిఫెస్టోతో ముందుకెళ్తాం. రాష్ట్రానికి పట్టిన శని జగన్‌ను వదిలిం చడమే తెదేపా-జనసేన తొలి టార్గెట్. ఈ సమావేశంలో సీట్ల కేటాయింపుపై ఎటువంటి చర్చ జరగలేదు. ఇక నుండి ఏ కార్యక్రమం జరిగినా తెదేపా - జనసేన కలిసే వెళ్తాయని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.



కుల, మత ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతూ పైశాచిక అనందం పొందే సైకో జగన్ కిరాయి మనుషులు టీడీపీ అధినేత చంద్రబాబు పేరుతో ఒక ఫేక్ లెటర్ వదిలారని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. ఈ మేరకు అయన ట్వీట్ చేశారు. ప్రజా విశ్వాసం కోల్పోయిన వైసీపీ మూకల ఫేక్ ఎత్తుగడల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లోకేష్ సూచించారు.

ఏపీకి మళ్లీ జగనే సీఎం కావాలంటూ వైసీపీ ప్రారంభించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంపైనా లోకేశ్ స్పందించారు. వై ఏపీ నీడ్స్ జగన్? అంటూ తిరిగి ప్రశ్నించారు. ఏపీకి జగన్ ఎందుకు కావాలి? అని అంధ్రప్రదేశ్ ప్రజలు కూడా సరిగ్గా ఇదే అడుగుతున్నారని వ్యంగ్యం ప్రదర్శించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా దోచుకుని,ధ్వంసం చేసిన జగన్‌ను ఏపీ ఎందుకు కావాలనుకుంటుంది? అని ప్రశ్నించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.

జీరో వాడకం...రూ.295 బిల్లు అంటూ ఓ పత్రికలో వచ్చిన కథనంపైనా లోకేశ్ స్పందించారు. జనాన్ని క్యాన్సర్ గడ్డలా పట్టి పీడిస్తున్న నువ్వు బిడ్డ ఎలా అవుతావు జగన్? అంటూ ఎత్తిపొడిచారు. వాహ్... ఒక్క యూనిట్ కూడా వాడని ఇంటికి రూ.295 కరెంటు బిల్లు బాదుడు. సొంత పేపరు, చానల్, సిమెంటు, విద్యుత్ కంపెనీలు, ఊరికో ప్యాలెస్ ఉన్న అవినీతి అనకొండ, పెత్తందారుడు జగన్ పేదలకు రూపాయి స్కీం ఇచ్చి వెయ్యి రూపాయలు దోచే స్కాం" అంటూ ధ్వజమెత్తారు.

(మొదటి పేజీ తరువాయి)

న్యాయస్థానం దాన్ని తిరస్కరించడంతో అయన సుప్రీం తలుపుతట్టారు. క్వాష్ పిటిషన్‌తో పాటు చంద్రబాబు సుప్రీంకోర్టులో ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. క్వాష్ పిటిషన్ పై ఇరుపక్షాల వాదనలు గతనెల 17న ముగిశాయి. చివరి రోజు విచారణ సందర్భంగా.. ముందస్తు బెయిల్ విచారణను నవంబర్ 9కి వాయిదా వేస్తూ..అంతకుముందే చంద్రబాబుకి 17(ఏ) వర్తింపుపై తీర్పునిస్తామని ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ మేరకు గురువారం లోగా 17(ఏ) విషయంపై సుప్రీంతీర్పు వస్తుందని పలువురు భావించారు.

సుప్రీం ధర్మాసనం గతనెలలో చెప్పిన మేరకు స్కిల్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ నిన్న విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా... కొన్ని అంశాలు క్వాష్ పిటిషన్, ముందస్తు బెయిల్ పిటిషన్లతో ముడిపడి ఉండటం వల్ల ముందస్తు బెయిల్



విచారణను ధర్మాసనం ఈ నెల 30కి వాయిదా వేస్తూ, క్వాష్ పిటిషన్‌పై తీర్పుని దీపావళి సెలవుల తర్వాత వెల్లడిస్తామని చెప్పింది. వారాంతపు, దీపావళి సెలవుల సందర్భంగా ఈనెల 12 నుంచి 19 వరకు సుప్రీంకోర్టు పనిచేయదు కనుక క్వాష్ పిటిషన్ పై తీర్పు ఆ తరువాతే రాగలదు.

చంద్రబాబుకి వ్యతిరేకంగా ఎట్టి సాక్ష్యాధారాలు చూపకుండా స్కిల్ డెవలప్ మెంట్ కేసులో సీఐడీ అయన్ని అక్రమంగా, హడావుడిగా సెప్టెంబర్ 9న అరెస్ట్ చేసి తప్పుడు రిమాండ్ రిపోర్టుతో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు పంపింది. 52 రోజుల జైలు నిర్బంధం తర్వాత మెడికల్ బెయిల్ పై చంద్రబాబు గత నెల 31న విడుదలయ్యారు. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ చంద్రబాబు ఈనెల 28న తిరిగి జైలుకు వెళ్లాలని హైకోర్టు అదేశించింది. బయటకు వచ్చినప్పటి నుంచీ చంద్రబాబు పలు అరోగ్య పరీక్షలు చేయించుకుంటూ...కుడి కంటికి శుక్లం అపరేషన్ కూడా చేయించుకున్నారు.

చంద్రబాబుకు ఈ నెల 28వరకు అరోగ్య కారణాల వలన మధ్యంతర బెయిల్ లభించినందున అప్పటివరకు అయన్ని అరెస్ట్ చేయమని సీఐడీ గత నెల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈలోగా చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు తీర్పు ఆయనకు అనుకూలంగా వస్తే ఆయన తిరిగి జైలుకు వెళ్లాల్సిన అవసరం ఉండదని... దానితో పాటు అయనపై నమోదైన ఇతర అవినీతికేసులు వీగిపోతాయని న్యాయనిపుణుల అభిప్రాయం.

---

విశాఖపట్నం: విశాఖపట్నం ఎయిర్ పోర్టును ఈ నెల 15 నుంచి రాత్రి పూట మూసివేయనున్నారు. రన్ వే పునరుద్ధరణ పనుల నిమిత్తం ఈ నిర్ణయం తీసుకున్నారు. రాత్రి 9 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు విమానాశ్రయం కార్యకలాపాలు నిలిపివేస్తారు. పునరుద్ధరణ పనుల కారణంగా 4నుంచి 6 నెలలపాటు విశాఖ ఎయిర్ పోర్టు నుంచి రాత్రివేళ కార్యకలాపాలు నిలిచిపోనున్నాయి. విమానాశ్రయం రాత్రివేళ మూసివేతపై బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు తూర్పు నౌకాదళ కమాండింగ్(ఈఎన్‌సీ) అధికారులతో చర్చించారు. రన్ వే పునరుద్ధరణ పనుల నిమిత్తం విమానాశ్రయం మూసివేత తప్పనిసరి అని ఈఎన్‌సీ చీఫ్ స్పష్టం చేశారు.

ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్ల డించారు. అయితే, ఇక్కడి విమానాశ్రయంలో పగటిపూట సర్వీసులు పెంచుకునేందుకు సుము ఖత వ్యక్తం చేశారు. విశాఖలో తూర్పు నావికాదళ కమాండ్ ఉన్నందున ఇక్కడి ఎయిర్ పోర్టు నేవీ నియంత్రణలో ఉంటుందన్న సంగతి తెలిసిందే.

---

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా పూర్తిగా రాజకీయ స్వప్రయోజనాలకోసం భారీస్థాయిలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి పలు అసత్యాలను రంగుల్లో ప్రచురించి 24 పేజీల ఒక పుస్తకాన్ని ప్రజలకు అందించడానికి ముద్రించింది జగన్ ప్రభుత్వం. అందులో పొందుపరిచిన విషయాలన్నీ పూర్తిగా అబద్ధాలు..అసంబద్ధతతో కూడి ఉన్నాయి. వాటిలో కొన్నింటిని ఈ రిపోర్ట్‌లో పరిశీలిద్దాం:

1. 2019-2023కాలంలో చరిత్రలో ఎన్నడూ ఎరుగని విప్లవాత్మక పాలనను అందించారట జగన్‌రెడ్డి.

ఒకటి రెండు కార్యక్రమాలు తప్పితే తక్కినవన్నీ గతంలో అమలు చేయబడ్డ వాటికి కేవలం నకిలీవి అవడం కాదనలేని వాస్తవమైనా.. అదేదో విప్లవాత్మక పాలన అని తనకు తానే రంగుల పుస్తకం మొదటి పేజీలో చెప్పుకోవడం హాస్యాస్పదం, విడ్డూరంగా ఉంది.

2. అభివృద్ధి అంటే ఏమిటో చెప్పే ప్రయత్నంలో భాగంగా..'పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు,పల్లెలు స్వయం సమృద్ధి సాధిస్తేనే దేశం అభివృద్ధి చెందినట్టు' అని మహాత్మాగాంధీని ఉటంకించారు.

గ్రామస్థాయిలో స్వయం పాలనకు బాటలు వేసిన పంచాయతీ రాజ్‌వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యంచేసి,రాజకీయ స్వీయ ప్రయోజనాలకోసం వార్డు, సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల నియామకాలు చేపట్టి, కేంద్ర ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు పంచాయతీలకు అందే వేలాదికోట్ల నిధుల దారి మళ్లింపు, గ్రామీణ రహదారులపై పూర్తినిర్లక్ష్యం.. ఇత్యాది నిర్వాకాల ద్వారా గాంధీజీ ఎంతగానో ప్రేమించిన గ్రామాలను పూర్తిగా అంధకారంలోకి నెట్టిన జగన్ రెడ్డి ఆలోచనలు, చర్యలు గాంధీజీ ఆత్మను ఘోషింప చేస్తాయి.

3. జగన్ ఎలాంటి అభివృద్ధి సిద్ధాంతాలతో పరిపాలన చేశారు అన్న విషయాన్ని వివరిస్తూ.. 'మాటతప్పం -మడమ తిప్పం'..'నేను విన్నాను-నేను ఉన్నాను'.. అనే సిద్ధాంతాన్ని అనుసరించినట్టు తెలిపే దుస్సాహసం చేశారు. ప్రపంచ చరిత్రలో వినడం.. కవడం ఒక అభివృద్ధి సిద్ధాంతమని చెప్పే సాహసం ఏ సామాజిక, అర్థిక శాస్త్రవేత్త చేసిన దాఖలాలు లేవు. ఒక వేళ.. అది ఒక సిద్ధాంతంగా మనం అంగీకరించినా ఆ సిద్ధాంతానికే జగన్‌రెడ్డి నిస్సిగ్గుగా తూట్లు పొడవడం రాష్ట్ర ప్రజలు ఇప్పటికే గమనించారు. అధికారంలోకి రాకముందు జగన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో 90శాతం పూర్తిగా అమలు కాకపోవడం, పాక్షికంగా అమలు కావడం మాత్రమే జరిగింది.

ఉదాహరణకు.. మద్యాన్ని దశలవారీగా అమలు చేస్తానని హామీ ఇచ్చిన జగన్, మద్యంపై వచ్చే ఆదాయంతోనే పాలన సాగించడం..రానున్న25 ఏళ్లలో మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం మాటతప్పి మడమ తిప్పడం కాదా? అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సీపీఎస్‌ను రద్దుచేసి,ఓపీఎస్ ను ప్రవేశపెడతానని హామీఇచ్చి, ఉద్యోగుల, ఉపాధ్యాయుల ఓట్లు దండుకొని నేడు చేసిందేమిటి? ఇలాంటి మాట తప్పుళ్లు..మడమ తిప్పుళ్లు నాలుగున్నరేళ్లలో కోకొల్లలు.

4. సాంఘిక భద్రత కోసం పింఛన్లు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా అర్థిక సాయం చేస్తున్నానని గొప్పులు చెప్పుకుంటున్నారు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి.

దేశంలోనే సాంఘిక భద్రత పథకాలకు బలమైన పునాదులువేసింది మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ ఎన్.టీ. రామారావు గారన్నది జగద్విదితం. అలాంటి పథకాలు జగన్‌తో మొదలై ఆయనతోనే ముగిసేట్లుగా చెప్పుకోవడం అసత్యం, అతిశయం, అహంకారం, అవివేకాలకు సాక్షీభూతం కాక మరేమిటి?

5. సామాజిక న్యాయం దిశగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు పెద్దపీట వేశారట. ఇంతకన్నా వాస్తవ దూరమైన అసత్యం మరొకటి ఉంటుందా?

కనీవినీ ఎరుగని విధంగా దళితులు, గిరిజనులు, బీసీలు, మైనారిటీలు దాడులు, హత్యలు, అత్యాచారాలు, అవమానాలు, వేధింపులకు ప్రతిరోజూ గురవుతుంటే.. కనీసం అట్టి ఒక్క ఘటనను కూడా నోరువిప్పి ఖండించని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తాను సామాజిక న్యాయం చేశానంటే ఎవరైనా నమ్ముతారా?

రాష్ట్రాన్ని, సహజ వనరులు అన్నింటినీ తనవారైన నలుగురు రెడ్ల చేతుల్లో పెట్టి.. దళిత మంత్రులు, ఉపముఖ్యమంత్రులకు సభల్లో కనీసం కుర్చీకూడా వేయకుండా తన సామంతులతో మోకాళ్లపై వంగి మాట్లాడేలా చేసి.. ఉన్నతమైన నామినేటెడ్ పదవుల్లో 90శాతం తన కులానికి చెందిన వారికే కట్టబెట్టి.. ఇదే నా మార్క్ సామాజిక న్యాయమని జగన్ రెడ్డి నిరూపించింది వాస్తవం కాదా?

ఊపిరాడకుండా చేసే జగన్ రెడ్డి రాక్షస కౌగిలికి ప్రజలు మరోసారి సిద్ధపడతారా? ప్రజలు పిచ్చివాళ్లని జగన్ రెడ్డి అనుకుంటున్నాడు. గతంలో పలుసార్లు దేశవ్యాప్తం గా అట్టి రాక్షసులకు ప్రజలు గుణపాఠం చెప్పిన వాస్తవాన్ని జగనాసురుడు గుర్తు తెచ్చుకుంటే మంచిది.

రంగుల పుస్తకంలో వండివార్చిన పలు ఇతర అసత్యాలను వచ్చే సంచికల్లో విశ్లేషిద్దాం..!






అమరావతి: సోషల్ మీడియాలో చంద్రబాబు పేరు మీద వైసీపీ ప్రచారం చేస్తున్నది లేఖ ఫేక్ అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య స్పష్టంచేసారు. ఫేక్ లేఖతో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై ఫిర్యాదు చేసేందుకు సీఐడీ అడిషనల్ డీజీ సంజయ్ అందుబాటులో ఉండటం లేదని ఆయన మండిపడ్డారు. గురువారం టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ... జగన్ మోహన్‌రెడ్డికి తన ప్రభుత్వం త్వరలో అంతం కాబోతుందనే విషయం బాగా అర్థమయిందన్నారు. అందుకే వికృత చేష్టలతో సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని తెలుగుదేశం పార్టీ నాయకుల మనోధైర్యాన్ని దెబ్బతీసి లబ్ధిపొందాలని చూస్తున్నాడు. అందులో భాగమే చంద్రబాబు పేరుతో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు సజ్జల భార్గవ్‌రెడ్డి విడుదల చేసిన లేఖ. అందులో అంతా చెత్త రాసి చివరన చంద్రబాబు సంతకం ముద్రించారు. తెలుగుదేశం పార్టీపై విషం కక్కటానికి, తెలుగుదేశం శ్రేణులను పక్కదోవ పట్టించడానికి జుగుప్సాకరంగా లేఖను సృష్టించి ప్రచారం చేస్తున్నారు. ప్రజలు ఎవ్వరు కూడా ఈ లేఖను నమ్మలేదు.

ప్రజల్లో కుల, మత, వర్గం భేదాలు లేకుండా అభివృద్దే లక్ష్యంగా చంద్రబాబు పని చేయటమే అందుకు కారణం. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడుతున్న వారిపై దృష్టి పెట్టాం. సీఎం ఫ్యామిలీ, మంత్రులు, ఆఖరికి ప్రతిపక్షాలు మీద అయినా తప్పుడు పోస్టులు పెడితే ఊరుకోము అని సీఐడి చీఫ్ సంజయ్ బుధవారం విలేకరుల సమావేశంలో చెప్పటంతో నాకు ధైర్యం వచ్చింది. అందుకే ఈ లేఖపై ఫిర్యాదు ఇద్దామని అపాయింట్ మెంట్



కోసం సంజయ్‌కి వాట్సాప్ మెసేజ్ చేసాను. ఆయన కార్యాలయానికి మెసేజ్ చేసాను. కానీ ఎటువంటి స్పందనా లేదు. దాంతో ఆయన ప్రెస్ మీట్‌లో చెప్పినదంతా అబద్దమేనని తేలిపోయింది. చేసేది లేక ఫిర్యాదును మెయిల్ ద్వారా పంపించాను. ఈ లేఖ వెనుక ఉన్న సజ్జల భార్గవ్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోండి. ఇవే కాకుండా గతంలో మా నాయకుడు అచ్చెన్నాయుడి పేరు మీద కూడా లేఖలు విడుదల చేసారు. మా మహిళా నాయకురాలు వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ అనురాధ మీద అనుచిత పోస్టులు పెట్టారు. నిజంగా సంజయ్ పెట్టిన ప్రెస్ మీట్ చిత్తశుద్ధితో పెట్టిందే అయితే, మీకు ధైర్యం ఉంటే అరెస్టులు చేయండి. టీడీపీ మీదే కాకుండా హైకోర్ట్ మీద కూడ అనుచిత పోస్టులు పెట్టిన పంచ్ ప్రభాకర్ ను ఏం చేసారు? అధికార పార్టీకే మేము దాసోహం చేస్తాము అనుకోకుండా ఫేక్ లేఖను విడుదల చేసిన భార్గవ్ రెడ్డిని అరెస్ట్ చేయాలని సీఐడి అడిషనల్ డీజి సంజయ్‌ను వర్ల డిమాండ్ చేశారు.

---

విజయవాడ: జనసేన, టీడీపీ రైతులకు అండగా నిలుస్తాయని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. జనసేన, టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం గురువారం విజయవాడలో జరిగింది. ఈ కీలక భేటీ ముగిసిన అనంతరం నాదెండ్ల మీడియాతో మాట్లాడారు.

ఈ సమన్వయ కమిటీ సమావేశంలో రాష్ట్రంలోని కరవు పరిస్థితులపై చర్చించి తీర్మానం చేశామని వెల్లడించారు.రాష్ట్రంలోని కరవు మండలాల్లో పర్య టించి రైతులకు అందాల్సిన సాయం సక్రమంగా చేరేలా పోరాడాలని తీర్మానం చేసినట్టు వివరించారు.

కరవు పరిస్థితులు కళ్ల ముందు కనిపిస్తున్నా దేవుడి దయతో అంతా బాగుందని రాష్ట్ర పాలకుడు చెప్పడం పచ్చి అబద్ధం అని విమర్శించారు. ఖరీఫ్ సమయంలో 32.42శాతం వర్షపాతం మాత్రమే నమోదుకావడం, లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందనేది వాస్తవం అని నాదెండ్ల మనోహర్ స్పష్టంచేశారు.రాష్ట్రంలోని 25లక్షల ఎకరాల్లో కనీసం సాగు కూడా చేయలేదని తెలిపారు. ప్రకృతి వైపరీత్యం వల్ల నెలకొన్న కరవుతో పాటు పాలకపక్షం నిర్లక్ష్యధోరణుల తోనూ రైతాంగం నష్టపోయిందని అన్నారు.

సకాలంలో సాగు నీరు ఇవ్వకపోవడంతో పశ్చిమ కృష్ణా డెల్టా ప్రాంతంలో పంటలు దెబ్బతిన్నాయని.సాగునీటి విడుదలలో, కాలువల నిర్వహణలో అధికార యంత్రాంగం వైఫల్యం స్పష్టంగా ఉంద



ని నాదెండ్ల పేర్కొన్నారు. ఈ దుర్భర పరిస్థితుల్లో కరవు మండలాలను గుర్తించి ప్రకటించాల్సిన బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు.

నిబంధనల మేరకు కరవును లెక్కిస్తే 449మండలాలను ప్రకటించాల్సి ఉంది. కేవలం 103మండలాలనే కరవు మండలాలుగా గుర్తించడం రైతులను మోసగించడమే. వర్షాభావం కారణంగా, సాగునీరు అందకపోవడం వల్ల పంటలు కోల్పోయిన అన్ని మండలాలను కరవు మండలాలుగా గుర్తించాలి. రాష్ట్రవ్యాప్తంగా నష్టపోయిన రైతాంగానికి ఇన్ పుట్ సబ్సిడీ రూపంలో పంట నష్టపరిహారాన్ని అందజేయాలి.పంట బీమా అంశంపై ఉన్న అయోమయాన్ని తొలగించి, బీమాను తక్షణమే చెల్లించేలా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.ఈ మేరకు నేటి సమావేశం ద్వారా జనసేన-టీడీపీ డిమాండ్ చేస్తున్నాయని నాదెండ్ల వివరించారు.

---

న్యూఢిల్లీ:దేశంలో చట్టసభల సభ్యులపై (ఎంపీలు, ఎమ్మెల్యేలు) ఉన్న క్రిమినల్ కేసుల విచారణ విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అటువంటి కేసులను సమర్థవంతంగా పర్యవేక్షించడానికి చర్యలు తీసుకునే బాధ్యతను హై కోర్టులకు అప్పగించింది. ఇందుకోసం ప్రత్యేక బెంచ్‌లు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించింది. మరో 6 నెలల్లో లోక్‌సభ ఎన్నికలు వస్తుండటంతో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు చర్చనీయాంశంగా మారాయి.

ప్రజా ప్రతినిధులపై నమోదైన క్రిమినల్ కేసుల విచారణలను వేగంగా పూర్తి చేసేందుకు కచ్చితమైన ఏకరీతి మార్గదర్శకాలు జారీ చేయడం క్లిష్టమైన ప్రక్రియ అని సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలపై నమోదైన క్రిమినల్



కేసుల విచారణను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది... హైకోర్టులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. క్రిమినల్ కేసుల సత్వర విచారణకు అవసరమైన ప్రత్యేక బెంచ్‌లు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించింది. అవసరమైతే దిగువ కోర్టులు, ప్రత్యేక కోర్టుల నుంచి నివేదికలు సుమోటోగా తెప్పించుకోవాలని హైకోర్టులను సుప్రీంకోర్టు ఆదేశించింది. ట్రయల్ కోర్టులు అత్యవసరమైతే తప్ప ప్రజా ప్రతినిధులపై నమోదైన కేసుల విచారణలు వాయిదా వేయకూడదని ఆదేశాల్లో పేర్కొంది.కేసుల వివరాలను జిల్లా, ప్రత్యేక న్యాయస్థానాల నుంచి సేకరించి హైకోర్టు వెబ్‌సైట్‌లో ప్రత్యేక ట్యాబ్ ఏర్పాటు చేసి అందులో పొందుపరచాలని హైకోర్టులకు సూచించింది. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సాంకేతికతను జిల్లా న్యాయస్థానాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించింది.

సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ప్రజా ప్రతినిధులపై ఉన్న కేసుల సత్వర విచారణకు మార్గం సుగమం అయినట్లే. తెలుగు రాష్ట్రాల్లో ప్రజాప్రతినిధులపై కేసుల విచారణ అంటే.. అందరికీ గుర్తు వచ్చేది జగన్ రెడ్డి అక్రమాస్తుల కేసులే. చార్జిషీట్లు దాఖలు చేసి పదేళ్లు అయినా విచారణకు రాకుండా వేల కొద్దీ పిటిషన్లు వేసిన జగన్‌రెడ్డి వ్యవహారమే కళ్ల ముందు కనిపిస్తుంది. 32కు పైగా కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్న జగన్‌రెడ్డి, గత పదేళ్లుగా బెయిల్‌పైనే బయట ఉన్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉంటూ తన సహ నిందితులను కీలక పదవుల్లో నియమించు కున్నారు. కేసులు విచారణకు రాకుండా రకరకాల పిటిషన్లతో గడిపేస్తున్నారు. గతంలో ప్రజాప్రతినిధులపై కేసుల విచారణను ఏడాదిలోపు పూర్తిచేయాలని సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ప్రత్యేక కోర్టులు కూడా ఏర్పాటు చేశారు. అయితే తర్వాత పరిస్థితి అడుగు ముందుకు పడలేదు. ప్రస్తుతం జగన్‌రెడ్డి కేసులు సీబీఐ కోర్టులో విచారణకు రావడం గగనంగా మారింది.

ఈ పరిస్థితుల్లో జగన్ కేసుల విచారణ వేగంగా జరపాలని సుప్రీంకోర్టు, హై కోర్టుల్లో దాఖలైనపిటీషన్లకు సంబంధించి ఆయనకు ఇటీవల నోటీసులు జారీ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సుప్రీం కోర్టు తాజా ఆదేశాలతో కేసులవిచారణలో కదలిక రావడం ఖాయంగా కనిపిస్తోంది.

ఇక, ఎవరైనా ప్రజా ప్రతినిధిపై తీవ్ర నేరాలకు సంబంధించి ఆరోపణలు నిరూపితమైతే శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాలం నిషేధం విధించే విషయం పరిశీలిస్తున్నామని, ఈ అంశంపై ఇంకా విచారణ జరుపుతామని సీజేఐ చంద్రచూడ్ వెల్లడించారు. ఈ అంశంపై తాము ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వెల్లడించారు. తీవ్ర నేరాలకు పాల్పడే ప్రజాప్రతినిధులను జీవితకాలం ఎన్నికల పోటీ నుంచి బహిష్కరించాలని లాయర్ అశ్విని ఉపాధ్యాయ దాఖలు చేసిన పిల్‌పై విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ప్రజాప్రతినిధులు దోషిగా తేలితే ఆరేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం ఉంది.

---

అమరావతి (చైతన్యరథం): మాజీ మంత్రి, టీడీపీ నేత కొల్లు రవీంద్ర మద్యం కేసులో దాఖలుచేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై గురువారం రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం(హైకోర్టు) విచారణ జరిపింది. విచారణలో భాగంగా న్యాయవాదుల వాదోపవాదనలు విన్న న్యాయస్థానం.. తదుపరి విచారణను ఈ నెల 15కు వాయిదా వేసింది. అనంత రం కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీ అధికారులను హైకోర్టు ఆదేశించింది. గత ప్రభుత్వ హయంలో మద్యం కంపెనీ లకు అనుచిత లబ్ధి చేకూరేలా నిర్ణయం తీసుకున్నారన్న ఆరోపణలతో.. సీఐడీ అధికారులు తనపై నమోదు చేసిన కేసు లో ముందస్తుబెయిలు మంజూరు చేయా లని కోరుతూ.. మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత కొల్లు రవీంద్ర బుధవారం హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్లో.. దురుద్దేశపూర్వకంగానే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తమపై తప్పుడు కేసులు పెడుతోందని పేర్కొ న్నారు. మద్యం నిర్ణయార్థలకు సంబంధించి కేబినెట్ ఆమోదం ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ మద్యం పాలసీ వల్ల చోటు చేసుకుంటున్న అవినీతిపై తాము గళమెత్తుతున్నందుకే తమపై తప్పుడు కేసు నమోదు చేసిందని పిటిషన్లో వివరించారు.

సంపాదకీయం
చైతన్యరథం

# మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్నా నాయనా ?

ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే పేరుతో పెద్ద ఎత్తున జగన్ రెడ్డి కి డబ్బా కొట్టే ప్రచార కార్యక్రమం చేపట్టారు.ఇది పక్కా ప్రభుత్వ ఖర్చుతో చేపడుతున్న వైసిపి కార్యక్రమం. ప్రభుత్వ సొమ్ముతో తన పార్టీ కోసం ఎన్నికల ప్రచారం చేసుకొంటున్నారు. దీనిని ఎలా నిర్వహించాలో వీడియో కాన్ఫరెన్సు లో కలెక్టర్లకు జగన్ కూడా ఆదేశాలు ఇచ్చారు. ఇందులో అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను, వాలంటీర్లను భాగస్వాములను చేసి తన గురించి గొప్పగా చాటింపు వేయండి అంటూ ఈ కార్యక్రమం చేపట్టి బరితెగించి ప్రజాధనంతో ప్రచారం చేసుకొం టున్నారు జగన్ రెడ్డి. ప్రజాధనంతో అధికారులు ఇంటింటికీ వెళ్లి జగన్నామ స్మరణ చేయ్యబోతున్నారు. సొంత డబ్బుతో ఎన్ని గొప్పలు అయినా చెప్పుకోవచ్చు, జగనే ఎందుకు కావాలని ప్రచారం చేసుకోవచ్చు. ఎవరికీ అభ్యంతరం ఉండదు. జగన్ పాలనపై గొప్పలు చెబుతూ ప్రభుత్వ ధనంతో రూపొందించిన 24 పేజీల రంగు రంగుల బ్రోచర్‌ను సిద్ధం చేసి అందులో అంకెల గారడీలు, అన్నీ అబద్ధాలు, అర్ధసత్యాలతో ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా తన గొప్పతనాన్ని ఇంటిం టా డప్పు కొట్టాలని జగన్ ఆదేశించారు. తనది విప్లవా త్మక పాలనగా చెప్పాలి అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 15వేల, గ్రామ వార్డు సచివాలయాలున్నట్లు, ఈ కార్యక్రమానికి మొత్తంగా రూ.200 కోట్లు ప్రభుత్వ ధనం ఖర్చు చెయ్యబోతున్నట్లు సమాచారం. ఎవడబ్బ సొమ్మని వందల కోట్ల ప్రజాధనంతో పార్టీ కి ప్రచారం చేసుకొంటున్నారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. తాను చేస్తున్నదే గొప్ప పాలన అని చెప్పుకొనేందుకు. మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి మహనీయులు చెప్పిన సూక్తులు జోడించడం సిగ్గు చేటు. ఆ మహనీయుల సూక్తులు వల్లించే అర్హత జగన్‌కి వున్నారా? తన దుష్ట, రాక్షస పరిపాలనకు మహనీయుల సూక్తులు వల్లించి వారిని అపవిత్రం చేశారు. జగన్ దుష్ట పాలనకు వీరి పేర్లు అయితే కిమ్, హిట్లర్, తుగ్లక్,రావణాసుడు వంటి వారికి జగన్ సరితూగుతాడు. వీరి పేర్లు పెట్టుకొంటే అర్ధవంతంగా ఉండేది.

వంద తప్పులు చేసిన వాడినైనా నమ్ముతారేమో. కానీ ఒక్క చాన్సు అని మోసం చేసిన జగన్ రెడ్డిని మాత్రం నమ్మరు.వంద తప్పులు చేసిన వారు అయినా మారతారేమో కానీ మోసం చేసే బుద్ధి వున్న వారు నిరంతరం మోసం చేస్తూనే ఉంటారు.. తమ పరిపాలన ప్రజలు గుర్తు పెట్టుకోవాలి అంటే ప్రజలకు మేలు చేసే విధంగా సుపరిపాలన అందించాలి.కానీ జగన్ ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా చేసిన నాలుగు మంచి పనులు ప్రజలకు చెప్పుకోవడానికి ఏమి లేక ఊరు, వాడా రంగులు, పోస్టర్లు,పొలాల్లో సర్వే రాళ్ళ పైనా, సెల్ ఫోన్లు పైనా స్టిక్కర్లు అంటిస్తూ, ప్రభుత్వ కార్యాలయాలకు, పంచాయితీ ఆఫీసులకు పార్టీ రంగులు పులిమి ఇదే మా అభివృద్ధి అని కొన్నాళ్ళు ఊదర గొట్టారు. వైసిపి నాయకులు తమపై నమ్మకం లేకనే రంగులు, స్టిక్కర్లు ప్రచారాన్ని నమ్ముకొన్నారు. గడప, గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని తొలుత పార్టీ కార్యక్రమంగా చేపట్టారు. కానీ,ఎక్కడికక్కడ నిలదీతలు, నిరసనలు ఎదురుకావడంతో పార్టీ నేతలు జనంలోకి వెళ్లలేక మొఖం చాటేశారు. దీంతో దానిని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చి పోలీసులను తీసుకొని గడప,గడపకి తిరిగారు. తన ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధపడ్డారన్న విషయం జగన్ ప్రభుత్వానికి అర్ధం అయింది. తర్వాత మరోసారి మోసం చేసేందుకు మా నమ్మకం నువ్వే జగన్ అనే పేరుతో మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.కానీ జగన్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు మరోసారి మోసపోవడానికి సిద్ధంగాలేరు. ఆంధ్రులు మరోసారి జగన్‌ను నమ్మరు. ప్రజలు మెచ్చి, నచ్చి మా నమ్మకం నువ్వే అని వారి నుంచి స్పందన రావాలి. రంగుల పిచ్చితో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. తర్వాత ఫోటోల,స్టిక్కర్ల పిచ్చిపతాక స్థాయికి చేరింది. పాసు పుస్తకాలపై, యాడ్స్, బ్యానర్లు, పోస్టర్లు, మరుగుదొడ్లు, చెత్త బండ్లు, ఇండ్లు ఇలా దేనిని వదలకుండా జగన్ బొమ్మలు కనిపించాలి అంటు ఆదేశించారు. గతంలో దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజల సొమ్మును పార్టీ ప్రచారానికి ఇంతలా వృధాచేయలేదు.ఈ విధమైన రంగులు,ఫొటోలు,స్టిక్కర్లు. నేనే ఆంధ్ర ప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా ఉండాలి అంటూ వికారాలతో ప్రచారం సాగించలేదు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అంటూ మరో బూటకపు ప్రచారం మొదలు పెట్టారు. మరి జగన్ ఏమి ఉద్ధరించారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వుండాలని ప్రచారం చేసుకొంటు న్నారో సమాధానం చెప్పాలి. కానీ దుష్ట, దుర్మార్గపు, రాక్షస పరిపాలన ప్రజలు కోరుకోవడం లేదు.

నాలుగేళ్లుగా ప్రచార పటాటోపం తప్ప రాష్ట్రానికి చేసింది ఏమిలేదు. జగన్ పాలనలో అభివృద్ధి అనేది మిధ్యగా మిగిలి పోయింది. అసమర్ధ పాలన పై గళమెత్తితే సమస్యను సానుకూలంగా విశ్లేషించడం మాని గొంతులు నొక్కారు. ఆంధ్రప్రదేశ్‌లో సమస్త వ్యవస్థలు ధ్వంసం అయ్యాయి. జన శ్రేయానికి గొడుగు పట్టాల్సిన అధికారాన్ని ప్రతిపక్షాన్ని వేధించడానికి, దెబ్బతీడానికి, వ్యవస్థలను ధ్వసం చేయడానికి ఉపయో గించారు. నవ్యాంధ్రా పై కక్ష సాధింపు చర్యలతో నవ్యాంధ్రను నిలబెట్టక పోగా పడగొట్టారు. అభివృద్ధి బాట పట్టిన ఆంధ్రప్రదేశ్‌ను తిరోగమనంలోకి నెట్టారు. పగ,ప్రతీకారాలు, కూల్చివేతలు, రద్దులు పై చూపిన పట్టుదల రాష్ట్రాభివృద్ధిపై చూపలేదు, గత తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పధకాలు అన్నిటిని రద్దు చేశారు.నేను వున్నాను,నేను విన్నాను అంటూ శుష్కవచనాలతో రక్తి కట్టించి అధికా రంలోకి వచ్చి ధర్మాన్ని విస్మరించి, అధర్మ రాజ్యం స్థాపించి రాష్ట్రాన్ని విషకలుషితం చేశారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను, ప్రజలకు మేలు చేయడానికి రాజ్యాంగ బద్దంగా వున్న పాలనా యంత్రాంగాన్ని తమ రాజకీయ ప్రయోజనాలకు రాళ్ళెత్తే కూలీలుగా మార్చు కున్నారు. ఏ నియంత పాలనలో కనపడని దౌర్జన్య కాండ కొనసాగింది.

అసలు ముఖ్యమంత్రి పదవికి జగన్మోహన్ రెడ్డి యోగ్యుడేనా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జగన్ తత్వం తెలియక తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారు. మరోసారి అటువంటి తప్పు చెయ్యమంటున్నారు. సమర్థుడు చేతికి రాయి ఇస్తే దానిని శిల్పంలా చెక్కు తాడు. అదే పిచ్చోడి చేతికి రాయి ఇస్తే ఆ రాయిని ఎవరిపైకి విసురుతాడో తెలియదు. ఆ చందంగానే జగన్ రెడ్డికి ప్రజలు ఇచ్చిన అధికారం పిచ్చోడి చేతిలో రాయి అయిందని. జగన్ నిజస్వరూపం తెలుసు కోకుండా కారాగారాల్లో ఉండాల్సిన వ్యక్తిని అధికార పీఠం ఎక్కించి ఆంధ్రప్రదేశ్ ఆగం కావడానికి కార ణం అయ్యామని ప్రజలు పశ్చాత్తాప పడుతున్నారు. రాష్ట్రానికి జగన్ రెడ్డి చేసిన నష్టాన్ని సరిదిద్దడం అంత సాధ్యం కాదు.అధికారంలోకి వచ్చిన దగ్గరనుండి అవినీతి బురదలో పొర్లడం తప్ప సామాన్యుడి శ్రేయ స్సు పట్టించుకొన్న పాపాన పోలేదు. జగన్ పాలనలో అన్యాయం, అక్రమాలు, అఘాయిత్యాలు, దురాగతాలు పరాకాష్టకు చేరాయి. రాష్ట్రంలో మహిళలపై అఘాయి త్యాలు, దళితులు, బీసీలు, మైనార్టీలపై దాడులు, ప్రతిపక్షాలపై,జర్నలిష్టులపై దాడులు పెరిగిపోయ్యాయి. సామూహిక హత్యలు, సామూహిక అత్యాచారాలు, శిరోముండనాలు, హత్యాయత్నాలు, అక్రమకేసులు, అక్రమ నిర్బంధాలు, గృహనిర్బంధాలు, కక్ష సాధింపుల తో జర్మనీలో నాజీల దురాగతాలను కళ్ళకు కదుతు న్నందుకు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలనుకొంటున్నారా జగన్ రెడ్డి? అన్ని వర్గాల ప్రజల జీవితాలు సమస్యల కొలిమిలో కరిగి పోతున్నందుకు, దళితులపై, బీసీ, మైనార్టీలపై దాడులు చేసినా. మహిళలపై దురాగతాల కు పాల్పడినా,శిరోముండ నాలు చేసినా, వేధింపులకు కుటుంబాలకు కుటుంబాలే ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితులు నెలకొన్నా, దళిత, గిరిజనులకు రక్షణ లేకుండా పోయి వారు బిక్కు,బిక్కు మంటూ బతకాల్సిన పరిస్థితి వచ్చినందుకు ముఖ్యమంత్రి కావాలనుకొంటు న్నారా జగన్? ఒక పక్కన పేదలు, పెత్తం దారులు అంటూ సుద్దులు చెబుతున్న పెద్దమనిషి పాలనలో నెలకు ముగ్గురు ఎస్సీ, ఎస్టీలు హత్యలు జరుగుతుం డగా, వారానికి నలుగురు దళిత, గిరిజన మహిళల పై సగటున రోజుకు 7దాడులు, అఘాయిత్యాలు జరుగు తున్నందుకు, ఆ వర్గాల భద్రత గాలిలో దీపం అయినందుకు ముఖ్యమంత్రి కావాలను కొంటున్నారా?

రాష్ట్రంలో జరుగుతున్న దారుణాలు పై ముఖ్య మంత్రి ఒక్కసారి కూడా సమీక్షించక పోగా నోరు విప్పలేదు, రాష్ట్రంలో జరుగుతున్నఘోరాలకు,నేరాలకు ముఖ్యమంత్రి తన భాధ్యత లేనట్లు వ్యవహరించారు. విషం లో పుట్టిన పురుగుకి పురుగే ఆహారం అయినట్లే అరాచక వాడికి అధికారం దక్కిడంతో అరాచకంగా రాజ్యమేలినందుకు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలను కొంటున్నారా? తన సోదరిని ఎందుకు వేదిస్తున్నారని ప్రశ్నించి నందుకు 10 వతరగతి విద్యార్ధిని దారు ణంగా పట్టపగలు పెట్రోలు పోసి తగులబెట్టినా ముఖ్య మంత్రి నోరు విప్ప నందుకు .సిఎం ఇంటికి కూత వేటు దూరంలో ఒక దళిత మహిళను అత్యాచారం చేసి హత్య చేసినా,నెల్లూరులో సామూహిక అత్యాచారం, ఏలూరులో యాసిడ్ దాడి, పులివెందుల్లో దళితుడి హత్య, ప్రకాశం జిల్లాలో దళిత మహిళ హనుమాయ మ్మను ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపేయ్యడం,మాస్కులు అడిగిన పాపానికి సీనియర్ డాక్టర్, దళితుడైన సుధాకర్‌ను నడిరోడ్డుపై పెడరెక్కలు విరిచి, రోడ్డుపై ఈడ్చుకుంటూ వెళ్లి మనోవేధనతో చనిపోయేలా చెయ్యడం. ఇసుక అక్రమాలను ప్రశ్నించిన వారిని కిరాతకంగా చంపేశారు. ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించిన వరప్రసాద్ అనే యువకుడిని పోలీస్ స్టేషన్లోనే గుండుకొట్టి అవమానించడం . అధికార పార్టీ ఎమ్మెల్సీ దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేయ్యడం, మాస్క్ పెట్టుకోలేదని మరో దళిత యువ కుణ్ణి లాఠీలతో చితకబాది చంపేయ్యడం, ఇలా ఎన్నో నేరాలు,ఘోరాలు చేస్తూ బడుగు బలహీన వర్గాల పై దండ యాత్ర చేసి దళిత జనోద్ధారకుడుగా నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ అంటూ బులిపిస్తున్నందుకు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలను కొంటున్నారా? నాలుగేళ్లుగా వారి అభివృద్ధికి చేసింది ఏమి లేకుండా గొప్పల డప్పు కొట్టుకొనేందుకు, రాష్ట్రంలో మహిళలపై 52,587 నేరాలు జరిగినందుకు, మహిళల మిస్సింగ్ కేసులు 22,278, నమోదు అయినందుకు, 32 మంది మహిళలపై సామూహిక అత్యాచారాలు జరిగినందుకు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలనుకొంటున్నారా?. రాజ్యాం గాన్ని, దానిపై చేసిన ప్రమాణాన్ని కాలరాశి, ప్రజాస్వా మ్యాన్ని, పౌరహక్కులను నుగ్గు, నుగ్గు చేసి. తాత, తండ్రి వారసత్వ ఫ్యాక్షన్ రాజకీయాలను, దౌర్జన్యా లను, దోపిడి విధానాన్ని కొనసాగించి రాష్ట్రాన్ని నేరగాళ్లకు అడ్డాగా మార్చినందుకు మళ్ళి ముఖ్యమంత్రి కావాలనుకొంటున్నారా?

రాజకీయ కుట్రలు, మానసిక దాడులు, వ్యక్తిగత ఆస్తులు, కారులు ధ్వంసం, తోటలు, విధ్యాసంస్థలు ధ్వంసం, అక్రమ అరెష్టులు, వేధింపులులతో ఒక బీతా వాహ వాతావరణం నెలకొన్నందుకు, రాష్ట్రాన్ని నవ్యాం ధ్రను నరులు పాలిస్తున్నారా? నరరూప రాక్షసులు పాలిస్తున్నారా అన్న విధంగా వ్యవహరించినందుకు, మంత్రులు సభ్యసమాజం సిగ్గుపడే విధంగా నోటితో చెప్పలేని విధంగా దుర్భాషలాడేందుకు మళ్ళి జగన్ రెడ్డే ముఖ్యమంత్రి కావాలనుకొంటున్నారా? రాజ్యాంగ మన్నా, ప్రజాస్వామ్య మన్నా లెక్క లేకుండా నిరంకు శంతో ప్రశ్నిస్తే సంకెళ్లు, ఎదురు తిరిగితే జైళ్ళు అన్న విధంగా పాలన సాగించి నందుకు జగన్ రెడ్డే ముఖ్యమంత్రి కావాలనుకొంటున్నారా?. ప్రజాస్వా మ్యంలో ప్రతి పౌరుడికి ప్రభుత్వ విధానాలపై ప్రశ్నించే, నిరసన తెలిపే హక్కు వుంది. శాంతియుత ప్రదర్శనలు, నిరసనలు తెలిపే ప్రాథమిక హక్కు రాజకీయ పార్టీలకు,ప్రజలకు వుంది.హింసకు తావులే కుండా వారి హక్కును వినియోగించుకొనేలా పోలీసు లు తోడ్పడాలి. అలా కాకుండా నిరంకుశంగా వ్యవహ రించి వారి హక్కును కాలరాసే విధంగా నాయకులను అక్రమ అరెస్టులు చేయించడం కోసం ముఖ్యమంత్రి కావాలా? ప్రజలకు రక్షణకు విధేయులుగా ఉండాల్సిన పోలీసు వ్యవస్థను అధికార పార్టీ నాయకులకు విధేయులుగా వుండే విధంగా,తమ రాజకీయ ప్రయోజ నాలకు రాళ్లేత్తే కూలీలుగా మార్చినందుకు, రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలు చేయనందుకు, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్తితి దారుణంగా మార్చినందుకు మళ్ళి ముఖ్యమంత్రి కావాలనుకొంటున్నారా? జగన్ రెడ్డి పాలనలో 1011 ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని, గిరిజనులపై దాడులు కూడా పెరిగాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యురో గణాంకాలను ఇటీవల పార్లమెంట్ సాక్షిగా వెల్లడించడం, దళిత మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగినట్లు కేంద్ర హోంశాఖ ప్రకటించింది. అత్యాచారాల్లోనే కాక సెక్స్ వర్కర్లను తయారుచేసే కారా? నాగా ఏపీ ప్రథమస్థానంలో నిలవడం, డ్రగ్స్ ,గంజాయి కేంద్రం గా మార్చి దేశంలో ప్రథమస్థానంగా నిలిచినందుకు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలను కొంటున్నారా?

అధికారంలోకి వచ్చిన తరువాత ఎవరైనా మంచి కార్యక్రమం చేపట్టి పరిపాలన ప్రారంభిస్తారు కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం అద్భుతమైన అంతర్జాతీయ సమావేశాలు జరుపుకోవడానికి కూడా అవకాశం వున్న ప్రజావేధికను నిర్దాక్షిణ్యంగా రాత్రికి,రాత్రి కూల్చివేసి విధ్వంస పాలన మొదలు పెట్టారు. జగన్ రెడ్డి మూర?త్వానికి,అహంకారానికి శిధిలమైన ప్రజావేధిక శిధిలాలు ఎలా కనిపిస్తున్నాయో ఆంధ్రప్రదేశ్ కూడా అలానే శిధిలమై కనిపిస్తుంది. చంద్రబాబు ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఆనవాళ్ళు,విజయ చిహ్నాలు, పధకాలు, ప్రాజెక్టులు, ప్రతి పనిని రద్దు చేసి ఇల్లు పీకి పందిరివేసినట్లు పరిపాలన సాగించారు. ఒకే పధకానికి పదే,పదే ప్రకటనలు ఇస్తూ ప్రజాధనాన్ని జగన్ సొంత మీడియాకు, ఆయన అనుకూల మీడియాకు దోచి పెడుతున్నారు.ప్రభుత్వ పధకాల ప్రచారానికి రూ.5,000 కోట్లు ప్రజాధనాన్ని హారతి కర్పూరం చేశారు. బటన్ నొక్కుడు భహిరంగ సభల్లో మీ బిడ్డ,మీ బిడ్డను అంటూ సంభోదిస్తూ నంగనాచి మాటలు వింటున్న ప్రజలు సిగ్గుపడుతున్నారు. మాకు నీ వంటి అరాచక బిడ్డనే ముఖ్యమంత్రి కావాలన్నానాయనా అంటున్నారు ప్రజలు. ప్రపంచ చరిత్రలో ఎందరో నియంతలు కాలగర్భంలో కలిసిపొయ్యారు. జగనొక లెక్కకాదు. ఓటమి నుండి తప్పించుకోవడానికి దుర్యోధనుడు మడుగులో దాక్కున్నా బైటకి పిలిచి ఓడించిన చరిత్ర తెలుసుకొండి. అట్లాగే జగన్ రెడ్డి, ప్రజలకు ముఖం చూపకుండా పరదాలు మాటున తిరుగుతున్నా బైటకు రప్పించి ఓడించడం ఖాయం. శిశుపాలుడుని నూరు తప్పులు వరకు శ్రీ కృష్ణుడు క్షమించినట్లే జగన్ పట్ల ప్రజలు ఇన్నాళ్లు సహనంగా వున్నారు. ఇంక ప్రజలు సహనం కోల్పోయారు. ప్రజల చేతిలో ఓటమి శిక్షకు జగన్ గ్యాంగ్ అంతా సిద్ధంగా ఉండాలి. జగన్ రెడ్డి ఎన్ని అబద్దాల ప్రచారం చేసుకొన్నా జగన్ రెడ్డిని నమ్మే పరిస్థితి లేదు.

## రాయచోటిలో సీఎం జగన్ పర్యటన




రాయచోటి (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన అంటే ప్రజలు భయంతో వణికిపోతున్నారని, ఆయన పర్యటనకు వస్తున్నారం టనే పోలీసులు పలు ఆంక్షలు పెట్టి సామాన్య ప్రజల కు ఇబ్బందులు కలిగిస్తున్నారని నియోజకవర్గ టీడీపీ నేత రమేష్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. గురువారం ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో టీడీపీ నేతలను హౌస్ అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. టిడిపి నేత మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇంటికి చేరకున్న పోలీసులు... అతన్ని అదుపులో తీసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాయచోటి పర్యటనకు వస్తున్న సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న సామాన్య ప్రజలపై దాడులు చేయడం దుర్మార్గమన్నారు. సకాంలో వర్షాలు లేక, పంటలు ఎండిపోవడంతో ప్రజలు అనేక అవస్థలు పడుతుంటే జగన్ గానీ వైసీపీ నాయకులు గానీ ఇంత వరకు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదున్నారు. సైకో పాలన పోయి సైకిల్ పాలనలో వస్తేనే రాష్ట్రానికి అన్ని విధాలుగా మంచిందన్నారు.

# మాకొద్దు జగన్.. మళ్లీ రావొద్దు జగన్..!

## ఓబులాపురం సచివాలయం ఎదుట కాలవ శ్రీనివాసులు ధర్నా



సిఎంగా జగన్ మళ్లీ రావాలని కాలవ శ్రీనివాసులు ప్రశ్నించారు.

అనంతపురం: అనంతపురం జిల్లా డి హిరేహాల్ మండలంలోని ఓబులాపురం గ్రామంలో మా కొద్దు జగన్ మళ్లీ రావద్దు జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు నేతృత్వంలో తెదేపా నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సచివాలయాన్ని సందర్శించి కొత్త పింఛన్ల నిర్లక్ష్యంపై కాలవ శ్రీనివాసులు అధికారులతో సమీక్షించారు. సచివాలయం ఎదుట తెదేపా నేతలతో కలిసి మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు సార్ బైఠాయించి మాకొద్దు జగన్ మళ్లీ రావద్దు జగన్ అంటూ నినాదాలు చేపట్టారు. సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, ఎంపీడీవోలు, కలెక్టర్లను మొదలుకొని, అందర్నీ దీనిలో భాగస్వామ్యం చేయడం పూర్తిగా అధికార దుర్వినియోగం తప్ప మరొకటి లేదని విమర్శించారు. ప్రజల సొమ్ముతో వైసిపి పార్టీ పిచ్చి ప్రచారం పై టిడిపితోపాటు రాష్ట్రంలో అన్ని వర్గాల వాళ్ళు మేధావులు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు సొంత కార్యక్రమమానికిగానీ, పార్టీ కార్యక్రమానికి గానీ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకోలేదని బదులిచ్చారు. రాయలసీమ భవిష్యత్తు ఎడారి అవుతున్నందుకా, మద్యం నిషేధం దశలవారీగా అమలు చేస్తామన్న జగన్ రెడ్డి మద్యం రేట్లు పెంచాడానికా, మద్యం విక్రయాలు పెంచాడానికా,మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తేవడానికి దేని

## జోరు వర్షంలోనూ హెూరెత్తిన "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" ర్యాలీ



నర్సారావుపేట: ప్రజల కోసం,కార్యకర్తల కోసం ప్రాణమిచ్చే నాయకుడి పట్ల అభిమానం ఏ స్థాయిలో ఉంటుందో నరసరావుపేట 20వ వార్డు టీడీపీ శ్రేణులు నిరూపించారు."బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం నిర్వహణలో భాగంగా నరసరావుపేట 20వ వార్డుకు వచ్చిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబుకు టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.జోరు వర్షంలోనూ కార్ల ర్యాలీతో హెూరెత్తించారు. అరవింద బాబుతోనే నియోజకవర్గ అభివృద్ధి,చంద్రబాబుతోనే రాష్ట్రం సుభిక్షంగా మారుతుందని శ్రేణులు పిలుపునిచ్చారు. నాలుగున్నరేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి లేదు,సంక్షేమం లేదు,ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని డాక్టర్ చదలవాడ అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపడంతో పాటు ప్రజల్ని సొంత కాళ్ల పై నిలబెట్టే సత్తా చంద్రబాబు నాయుడుకు మాత్రమే ఉందన్నారు.ఈ మేరకు "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కరపత్రాలు పంపిణీ చేశారు.తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. మహాశక్తి పథకాలతో మహిళా శక్తిని,యువగళం నిరుద్యోగ భృతితో యువతకు భరోసాను,అన్నదాత సుఖీభవతో రైతన్నలకు,రక్షణ చట్టంతో బీసీలకు భరోసా చంద్రబాబుతోనే సాకారమవుతుందన్నారు.చంద్రబాబును గెలిపించుకుందాం..రాష్ట్రాన్ని సుభిక్షంగా మార్చుకుందామని చదలవాడ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము,డాక్టర్ కడియాల లలిత్,బొప్పూడి వెంకాయమ్మ,గాదెల రాఘవరావు,బండారు రాధమ్మ,గుత్త అంకమ్మ చౌదరి, నారిశెట్టి శర్మ,వేముల శివ,గాదెల ప్రసాద్,చాలాసాని పూర్ణయ్య,వేమవరపు సత్యం,గాదెల బాలా శ్రీనివాసరావు,నజీర్ షైక్,రావేళ్ల పెద్ద నాగేశ్వరావు, గాదెల హనుమంతరావు,కుంచల అంకమ్మ,బొప్పూడి శ్రీనివాసరావు,బండారు అఖిల్,విరగంధం వెంకటేష్, టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డికి ఘనస్వాగతం



కొత్తచెరువు: శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువులో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లెకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతి ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం టౌన్ లోని ఎస్సీ కాలనీ, దర్గా వీధిలో ఇంటింటికీ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ షూరిటీ బాండ్లను పంపిణీ చేశారు. ఈ పథకాలకు ఎటువంటి షరతులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని హామీ ఇచ్చారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో ఆయన మాట్లాడుతూ ఈ నాలుగున్నర ఏళ్ల పాలనలో దోపిడి అక్రమాలు అవినీతి దౌర్జన్యాలు కనిపిస్తున్నాయే తప్ప ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. అందరం సమిష్టిగా పోరాటం చేసి టిడిపి విజయానికి కృషి చేయాలన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధి తోపాటు పరిశ్రమలు వస్తాయని, తగనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కోట్ల సుజాతమ్మకి ఆత్మీయ స్వాగతం పలికిన గుమ్మనూరు కార్యకర్తలు

అలూరు: బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చిప్పగిరి మండలంలోని గుమ్మనూరు గ్రామంలో అలూరు నియోజకవర్గ టీడిపి ఇంఛార్జ్ కోట్ల సుజాతమ్మ పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ పత్రాలపై ప్రజలనుండి వారి సంశయాలను తెలుసుకుని వారితో సంతకాలు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో గుమ్మనూరు గ్రామ టీడిపి నాయకులతో పాటు చిప్పగిరి మండల టీడిపి నాయకులు, కార్యకర్తలు, టీడిపి ఎంపిటీసిలు,సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు,మాజీ సర్పంచులు అలాగే వివిధ హెూదాలలో ఉన్న టీడిపి నాయకులు, కార్యకర్తలు టీడిపి అనుబంధ సంఘాల నాయకులు,మండల తెలుగు యువత, నందమూరి, నారా, కోట్ల అభిమానులు,యూత్ నాయకులు అందరూ పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రతీ అడుగు ప్రజలకోసం 50 రోజులు పూర్తి

### ప్రజల ఆశీస్సులతో 25705 కుటుంబాల ఆదరణ

### పోలంరెడ్డి దినేష్ రెడ్డి



నెల్లూరు: ప్రతీ అడుగు ప్రజలకోసం 50 వ రోజు యాత్రను కోవూరు నియోజక వర్గ టిడిపి ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి విడవలూరు పంచాయితి ఎలగాలమ్మగుంట,అరుదంతియ వాడ,ఇందిరమ్మ కాలనీ, పటేల్ నగర్,ముసలారెడ్డి గుంట, వడ్డిపాల్లెం గ్రామాల్లో నిర్వహించారు. ప్రతీ అడుగు ప్రజలకోసం ప్రారంభించిన రోజు నుండి నేటివరకు 30 గ్రామాలు 50 రోజులు పూర్తి చేసుకుంటూ 25705 కుటుంబాలను కలుసుకున్నామని తెలిపారు. వారి అందరి ఆదరణతో ఆశీస్సులతో ముందుకు సాగుతున్న ఈ ప్రయాణం లో అడుగడుగునా తోడుగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు

## భిక్షాటన చేస్తూ నిరుద్యోగుల నిరసన





హిందూపురం: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వ సూచన మేరకు శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు జగన్ ప్రభుత్వ మోసపూరిత నోటిఫికేషన్ల పేరుతో జాబ్ కేలండర్ విడుదల చేయకుండా నిరుద్యోగులను వంచిస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా తెలుగు యువత అధ్వర్యంలో హిందూపురం నియోజకవర్గ కేంద్రం స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో తెలుగు యువత చెప్పులు కుడుతూ, హెూటల్లో టేబుల్స్ తుడుస్తూ, బిక్షాటన చేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు, తెలుగు యువత రాష్ట్ర,పార్లమెంట్, నియోజకవర్గ,పట్టణ,మండల,గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

## పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



కాకినాడ: నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్, ప్రతి సంవత్సరం లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తానని మాయ మాటలు చెప్పి యువత ఓట్లతో అధికారంలోకి వచ్చి మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ తీరును నిరసిస్తూ జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి జగ్గంపేట సెంటర్లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్దకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై యువతతో పాటు నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. జాబు రావాలంటే బాబు రావాలని నిరుద్యోగ యువత కోరుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ప్రతి ఊరు పాదయాత్రగా తిరుగుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి లక్షల ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ఐదు సంవత్సరాలలో ఏ ఒక్కరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించలేదని అన్నారు. ప్రతి సంవత్సరం కాకినాడలో జిల్లా టీడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌తో కలిసి ఉద్యోగాల కోసం పోరాడుతున్నామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు రెండు లక్షల 50 వేలు ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతి కల్పించాలని, మెగా డీఎస్సీ ద్వారా 50 వేలు పైనే ఉన్న ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, హెూమ్ డిపార్ట్‌మెంట్‌లో ఖాళీగా ఉన్న 40వేల ఉద్యోగాలు భర్తీ చేయాలని, ఇతర ప్రభుత్వ రంగ శాఖల ఖాళీలు భర్తీ ద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అడబాల వెంకటేశ్వరరావు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, మంగ రౌతు రామకృష్ణ, ఉంగరాల గణేష్, కొత్త కొండ బాబు, అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

కమలాపురం చైతన్యరథం: రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా వర్షాభావ పరిస్థితులు వల్ల పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తోందని కడప జిల్లా కమలాపురం నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు చాపాటి ప్రభాకర్‌రెడ్డి, మండల రైతు అధ్యక్షుడు రవీంద్రారెడ్డి విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత జిల్లా వాడైనప్పటికీ జిల్లా పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారన్నారు. ఖరీఫ్లో సాగు చేసిన పంటలు అన్నీ కూడా ఎండిపోయాయని, రబీలో సాగు చేసిన పంటలు కూడా ఎండిపోతున్నా ప్రభుత్వ మాత్రం వ్యవసాయ రంగంపై కక్ష కట్టినట్టుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు మైకు దొరికినప్పుడల్లా దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామని, విత్తు మొదలుకొని పంట ఉత్పత్తులను అమ్ముకునే వరకు ఏ దశలోనైనా రైతులకు ఇబ్బందులు ఎదురైతే రైతు భరోసా కేంద్రాలు ఆదుకుంటాయని ఉత్తర పగడ్బాలు పలుకుతుంటారని, నేడు ఈ రైతు భరోసా కేంద్రాలు ఏమాత్రం రైతాంగాన్ని ఆదుకుకుంటున్నాయని ప్రశ్నించారు. సెప్టెంబర్ నెలలో వర్షాలు పడి పాపాగ్ని నదిలో నెలరోజులు పైన నీటి ప్రవాహం ఉన్నప్పుడు, ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు గాని, నీటిపారుదల శాఖ అధికారులు గానీ ఆ నీటిని చెరువులకు మళ్ళించి ఉంటే కమలాపురం వల్లూరు మండలంలోని ఐదు చెరువులు నిండి ఉండేవన్నారు. ఆ నీటితోనైనా భూగర్భ జలాలు పెరిగి బోరు బావుల కింద మరియు చెరువుల ద్వారా కొన్ని పంటలనైనా రైతులు కాపాడుకునేవారని తెలిపారు. చెరువుల్లో నీరు నింపకపోవడంతోనే ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల, వ్యవసాయం ఉన్న చిత్తశుద్ధి అర్థమౌతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా, జిల్లా బీసీ ఉపాధ్యక్షులు శంకర్ యాదవ్, మండల బీసీ నాయకులు గుజ్జుల నారాయణ, జిల్లా రైతు కార్యదర్శి తిప్పాయపల్లె రమణారెడ్డి, జి. అప్పాయిపల్లి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం: రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట: బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో టీడీపీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు శుక్రవారం జగ్గయ్యపేట పట్టణం 16వ వార్డు రామాలయం వీధి, దేవరశెట్టి వారి వీధి, సత్రం సెంటర్లలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, మనుగడ కోసం రానున్న ఎన్నికల్లో సైకో దిగిపోవాలన్నారు. చంద్రన్నకు మద్దతుగా ఓట్లు వేసి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కాకినాడ: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ కోసం చేస్తున్న మోసపూరిత నోటిఫికేషన్ కోసం ప్రజలకు తెలిసే విధంగా కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం తాళ్ళరేవు తాహశిల్దార్ కార్యాలయం సమీపంలో తెలుగు యువత నేతలు నిరుద్యోగ యువత తో కరపత్రాలు ప్రదర్శించి ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా రోస్టర్ విధానం పాటించని నోటిఫికేషన్ ఎందుకు అని, యస్సీ, యస్టీ, బిసి కులాలు ను మోసం చేసేలా నోటిఫికేషన్ లను, ఎలక్షన్ ముందు తూతూ మంత్రంగా నోటిఫికేషన్ లా సిగ్గు సిగ్గు అంటూ ఆందోళన చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వమక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ మాట్లాడుతూ యువకుడునీ ముఖ్యమంత్రి గా ఎన్నుకుంటే రాష్ట్రం అభివృద్ధి పదంలో ఉంటుంది అని అనుకుంటే తిరోగమనం లో నడిపించారని, జగన్మోహన్ రెడ్డి ని ఇప్పుడు యువత అంతా జగన్ "మోసపు" రెడ్డి అంటున్నారని, ఈ నాలుగున్నర సంవత్సరాలలో నిరుద్యోగ యువత బోలెడంత ఆశతో ఎదురు చూస్తే వారికి నిరాశ ఎదురైందని అన్నారు, ఈ ధర్నా లో పాల్గొన్న ముమ్మిడివరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు కాకర్లపూడి రాజేష్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం లో మోసపోయిన యువత తో ఈరోజు మండల స్థాయిలో చేసామని, 11 వ తేదీన పార్లమెంటు స్థాయిలో, తరువాత రాష్ట్ర స్థాయిలో ధర్నాలు చేసి ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని గద్దెదించుతాం అన్నారు. యస్సీ సెల్ నాయకుడు జక్కల ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఈ వైయస్సార్ ప్రభుత్వం లో అధికంగా మోస పోయిన కులం అంటూ ఏదన్నా ఉంది అంటే అది ఒక్క యస్సీ కులమే అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రవీణ్ , అఖిల్, అనిల్, రమణ, శివభాస్కర్, సందీప్, గౌతం,నానిబాబు, యశ్వంత్, కృష్ణ, లోకేష్, మహేశ్వరరావు, శ్రీనివాసరావు, భాస్కర్, వీరబాబు, దుర్గా ప్రసాద్, విజయ్ శేఖర్, సాయి, సామ్సన్, తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు: బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కందుకూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రజలు అనేక సమస్యలు చెప్పుకుంటు న్నారు. గురువారం ఆయన కందుకూరు పట్టణంలోని 14 వ వార్డు యాదవపాలెం, చుట్టుగుంట రోడ్డు ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి కరప త్రాలు పంచారు. ఈ సందర్భంగా స్థానికులు తమ బాధలను నాగేశ్వరావుతో చెప్పుకున్నారు. ప్రభుత్వ పథకాలు సరిగా అందడం లేదని, రకరకాల కారణాలు చెప్పి సంక్షేమ పథకాలు నిలిపివేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఒక పథకం కింద లబ్ధిదారునిగా ఎంపిక చేస్తే, మిగిలిన పథకాలకు వారిని అనర్హులుగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కరెంట్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయన్న సాకుతో, వృద్ధుల పింఛన్లు అధికంగా నిలిపివేశారని చెప్పారు. కొన్ని సంక్షేమ పథకాలలో ప్రభుత్వం చెబుతున్నట్లుగా కాకుండా, తక్కువ మొత్తాలు బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయని నాగేశ్వరరావు దృష్టికి తెచ్చారు.

ఇంటూరి నాగేశ్వరరావు బదులిస్తూ రాష్ట్రంలో అన్ని చోట్లా ఇలాంటి పరిస్థితే ఉందని, ఒక్క ఛాన్స్ అని నమ్మించి ప్రజలను నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలన కంటే చంద్రబాబు పాలన వెయ్యిరెట్లు మేలు అన్న విషయాన్ని ప్రజలు ఇప్పటికే గుర్తించారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ఒక ప్రణాళిక ప్రకారం అన్ని వార్డుల్లో సమస్యలను పరిష్కరిస్తామని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. అందరూ ఐకమత్యంగా తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అప్పుడే మన సమస్యలన్నీ గట్టెక్కుతాయని నాగేశ్వరరావు అన్నారు. ఈసారి కందుకూరులో తన గెలుపుకు సహకరించాలని ఆయన అభ్యర్థించారు. అనంతరం జరిగిన ప్రజా వేదికలో తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోలోని అంశాలను స్థానికులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు గుమ్మడి బ్రహ్మయ్య, కాకుమాని మాల్యాద్రి, గల్లా రాధ, గల్లా రమణయ్య, మల్లెబోయిన ప్రసాదు, కుంచాల సురేష్, గుమ్మడి శ్రీనివాసులు, గుమ్మడి శివ, ముచ్చు వెంకయ్య, తూపిలి వెంకటరావు, పిరతల బాలాజీ, దామచర్ల మాల్యాద్రి, నల్లూరి సుబ్బారావు, పొడపాటి రవికుమార్, కంద్రా హరిబాబు, పాపనబోయిన మహేష్, చల్లా రామకృష్ణ, వరపర్ల కృష్ణ, కాకుమాని రవి, గోలి వెంకటేశ్వర్లు, నాయకులు చదలవాద కొండయ్య, నాదెళ్ల వెంకట సుబ్బారావు, చిలకపాటి మధు, వద్దెళ్ల రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, షేక్ మున్నా, చవిడిపోయిన వెంకటకృష్ణ, రావి వెంకటేశ్వర్లు, పిడికిటి రఘు, గల్లా భారతమ్మ, సయ్యద్ జియావుద్దీన్, షేక్ కరిముల్లా, ఉన్నం కృష్ణమోహన్, గుమ్మా శివ, మచ్చా మనోహర్, లింగాబత్తిన మల్యాద్రి, ఇతర నాయకులు పాల్గొన్నారు.




నెల్లూరు: ఉద్యోగులను మోసం చేస్తున్న అయన కుమారుడు జగన్మోహన్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలంటూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి తెలుగు యువత నాయకులు వెంకటగిరి పట్టణంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు మాట్లాడుతూ మీ కుమారుడు జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నమ్మించి నిరుద్యోగుల దగ్గర ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా నిరుద్యోగుల ఆత్మహత్యకు కారణం అవుతున్న నీ కుమారుడి కలలో కన్నా వచ్చి మంచి బుద్ధి ప్రసాదించే విధంగా చేయాలని వైస్ రాజశేఖర్‌రెడ్డికి విన్నవించుకున్నట్లు చెప్పారు. తెలుగు పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కె వి కె ప్రసాద్ మాట్లాడుతూ నిరుద్యోగులను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డికి కలలో కీ వచ్చైనా నిరుద్యోగులను మోసం చేయొద్దు వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చెయ్ అని బుద్ధి చెప్పు అని రాజశేఖర్ రెడ్డి గారికి విన్నవించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నియోజవర్గ, మండల నాయకులు.. తెలుగుదేశం పార్టీ మండల ,నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీలు, డిస్కమ్‌ల వ్యయాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

### చిలకలూరిపేటలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): మళ్లీ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటూ ప్రచార ఆర్భాటం మొదలు పెట్టిన వైకాపా, సీఎం జగన్ అసలు ఏ మొహం పెట్టుకుని ప్రజల ముందుకు వెళ్తారని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. ఏపీని రాజధాని లేని రాష్ట్రం చేసినందుకా? 45ఏళ్లకే పింఛను ఇస్తా అని మాట తప్పినందుకా? మద్యనిషేధాన్ని పక్కనపెట్టి పేదల ప్రాణాలు తీస్తున్నందుకా? పరిశ్రమలు, పెట్టుబడులను వెళ్లగొట్టి ఉపాధిలేకుండా చేసినందుకా? ప్రత్యేకహోదా, విభజనహామీల్ని గాలికి వదిలి పెట్టినందుకా? పోలవరం ఎప్పుడు పూర్తి అవుతుందో చెప్పలేని దుస్థితి తెచ్చినందుకా? ఇసుక, మద్యం దోపిడీల్లో కొత్త రికార్డులు సృష్టిస్తున్నందుకా? ఎందుకు జగనే మళ్లీ రావాలో వైకాపా బ్యాచ్ గానీ, వాళ్ల తాడేపల్లి బాస్ కానీ ప్రజలకు వివరించగలరా అంటూ "వై ఏపీ నీడ్స్ జగన్" ప్రచారంపై తీవ్రస్థాయిలో ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. చిలకలూరిపేట 11వ వార్డులో గురువారం బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం సందర్భంగా జగన్ ప్రభుత్వ వైఫల్యాలు, నిర్వాకాలను ఒక్కొక్కటిగా ఆయన ఎండగట్టారు. ముందుగా చర్చిలో ప్రార్థనలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. తర్వాత ప్రజావేదిక, రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ బిల్లుల బాదుడుపైనా ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ తన నాలుగున్నరేళ్ల పాలనలో 8సార్లు కరెంటు బిల్లులు పెంచారని, శ్లాబుల్లో మార్పులు చేసి కరెంటు బిల్లులను సామాన్యులు భరించలేని స్థాయికి చేర్చారు అని మండిపడ్డారు. ఎలాంటి వాడకం లేకపోయినా కనీస బిల్లులు కూడా షాక్ కొట్టే పరిస్థితి తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్డింపులన్నీ కలిపి విద్యుత్ వినియోగదారులపై ఏటా రూ.10వేల కోట్లు భారం వేస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయంలో కరెంటు బిల్లులు పెంచకపోగా, భవిష్యత్‌లో తగ్గిస్తామని చెప్పిన విషయాన్నీ ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ప్రభుత్వానికి పేదలపై ఏమాత్రం దయ ఉన్నా పెంచిన విద్యుత్ ఛార్జీలు తక్షణం తగ్గించాలి, నాలుగన్నరేళ్లలో పెంచిన, వసూలు చేసిన విద్యుత్ ఛార్జీలు, డిస్కమ్‌ల వ్యయాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఉన్న ఛార్జీలు చాలవన్నట్లు మరోసారి ట్రూఅప్ ఛార్జీలు పెంచుతారట అని మండిపడ్డారు.

## మంగళగిరి పట్టణంలోని టిడ్కో గృహాలకు లోకేష్ సహకారంతో తాగునీరు సరఫరా

### మంచినీటి ట్యాంకర్లను పంపించి తాగునీటిని సరఫరా చేయించిన నారా లోకేష్

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి పట్టణంలోని టిడ్కో గృహాలకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో వాటర్ ట్యాంకర్ల ద్వారా గురువారం తాగునీటిని సరఫరా చేయించారు. తాగునీటిని సరఫరా చేసే మోటర్లు మరమ్మత్తులకు గురికావడంతో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించారు. జలధార పేరుతో మంచినీటి ట్యాంకర్లను పంపించి తాగునీటిని సరఫరా చేయించారు. వాటర్ ట్యాంకర్ ను పంపి తాగునీటిని సరఫరా చేయించిన నారా లోకేష్ కు టిడ్కో నివాసితులు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు మాట్లాడుతూ తాగునీటి పునరుద్ధరణ అయ్యే వరకు ట్రాక్టర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు.




### మొహమ్మద్ నసీర్ అధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ



గుంటూరు (చైతన్యరథం): మాయ మాటలతో దళితుల్ని జగన్ రెడ్డి నిండా మోసం చేస్తున్నారని, సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దోచేస్తున్నారని గుంటూరు తూర్పు నియోజ కవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ నసీర్ అహ్మద్ వ్యాఖ్యానించారు. పేదలకు పది రూపాయాలు ఇచ్చి వందరూపాయాలు దోచు కుంటున్నారని మండిపడ్డారు. గురువారం నగరంలోని 55వ డివిజన్ డొంక రోడ్‌లోని ఇమ్మాన్యుల్‌పేటలో నిర్వహి ంచిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం నసీర్ మాట్లాడుతూ... అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి కలిపితే చంద్రబాబుని తెలుగు ప్రజలు ఖండాలు దాటివెళ్ళారంటే... విదేశాల్లో తెలుగు ప్రజల ఖ్యాతిని చాటరంటే దానికి కారణం విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబునని, దళితులకు మాయ మాటలు చెప్పిన జగన్ రెడ్డి దళితులను మోసం చేసాదని స్థానిక 55 డివిజన్‌లో దళిత వాడాలలో పక్క ఇళ్ల నిర్మాణానికి కృషి చేస్తామని అలాగే తెలుగుదేశం పార్టీ వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అందజేస్తామన్నారు. సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో గిరిజనులకు ఎక్కడుంది న్యాయం

#### మేడా రామకృష్ణ మండిపాటు

గుంటూరు (చైతన్యరథం): వైసీపీ పాలనలో గిరిజనులకు న్యాయం లేకుండా పోయిందని, దిశ చట్టం ఎక్కడుందని గుంటూరు జిల్లా ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ ప్రశ్నించారు. గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం చిలువూరి గ్రామానికి చెందిన పేద దళిత ఆడబిడ్డను అదే గ్రామానికి చెందిన అగ్రకులానికి చెందిన వ్యక్తి ప్రేమ పేరుతో మోసం చేయడంతో బాధితురాలు పరు గులు మందు తాగి గత వారం రోజులుగా విజయవాడ ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి గురువారం తుది శ్వాస విడటం ఎంతో బాధా కలిగిం చిందన్నారు. ఘటన జరిగి ఇన్ని రోజులైన ఇప్పటి వరకు ఒక్క అధికారి కూడా సంబంధిత వారిపై చర్యలు తీసు కోకపోవడం, పోలీసులు సైతం పట్టనట్ల వ్యవహరించడం దుర్మార్గమన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని మేడా హెచ్చరించారు.

## వై ఏపీ నీడ్స్ జగన్ దేనికోసం : గంటా శ్రీనివాసరావు

### ఏపీ హేట్స్ జగన్! వద్దనేందుకు సవాలక్ష కారణాలున్నాయి

### 20 ప్రశ్నలతో బహిరంగ లేఖ



అమరావతి (చైతన్యరథం): నిన్నటిదాకా "మా నమ్మకం నువ్వే జగన్" అన్న రాష్ట్ర ప్రజలు ఇక ఇప్పుడు "నిన్ను నమ్మం జగన్" అని మొహం మీదే చెప్పేస్తున్నారని టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. గడపగడపకూ వైసీపీ అన్నారని.. గడపగడపలో అవమానంతో వెనుదిరిగారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు 'వై ఏపీ నీడ్స్ జగన్" అనే కొత్త పల్లవి అందుకొన్నారని.. కానీ ప్రజలు మాత్రం 'ఏపీ హేట్స్ జగన్' అనే స్వరం అందుకున్నారని అన్నారు. వద్దు వద్దు ఈ జగన్.. మళ్లీ మా కొద్దు ఈ జగన్.. అనే నినాదంతో ప్రజలు ఉన్నారని, ట్విట్టర్ వేదికగా టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సీఎం జగన్మోహన్‌రెడ్డికి 20 ప్రశ్నలతో బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రాన్ని మూర్ఖపు పాలనతో అధోగతిపాలు చేసి.. అగమ్యగోచరంలోకి నెట్టేసినందుకా ఈ రాష్ట్రానికి మీరు అవసరం అని ప్రశ్నించారు. నవరత్నాలు నవమోసాలుగా చేసి.. ఏ ఒక్క రత్నాన్ని కూడా సక్రమంగా అమలు చేయనందుకా ఈ రాష్ట్రా నికి మీరు అవసరం అని నిలదీశారు. ఈ 20 ప్రశ్నలకు జగన్మోహన్‌రెడ్డి కానీ మంత్రులు కానీ, సలహాదారులు కానీ, సామంత రాజులు కానీ సమాధానం చెప్పగలరా అంటూ మండిపడ్డారు. వై ఏపీ నీడ్స్ జగన్.. దేనికోసమని గంటా ప్రశ్నించారు.

## వై ఏపీ నీడ్స్ జగన్ దేనికోసం : గంటా శ్రీనివాసరావు



అమరావతి (చైతన్యరథం): విద్యాశాఖ ప్రయోగశాలగా మారిందని.. జీవో నంబర్ 282 దానికి ఉదాహరణ అని మాజీ మంత్రి జవహర్ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మా ట్లాడుతూ.. ఒకసారి మినహాయింపు పేరుతో అడ్డదారులు ఏర్పాటు చేశారని విమర్శించారు. అవగాహనలేని అధికా రులతో విద్యా శాఖను నింపాలను కుంటున్నారని మండిపడ్డారు. డీఈఓ, డీడీ పోస్టులు నింపటానికి ప్రమోషన్ పద్ధతి ఉందన్నారు. ఈ జీవోలో సడలింపులే ఎక్కువ అని.. రిజర్వేషన్ తుంగలో తొక్కి అన్యాయంచేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. అర్హులు లేనపుడు క్యారీఫార్వర్డ్ కావల్సిన పోస్టు ఎలా భర్తీ చేస్తారని ప్రశ్నించారు. పాఠశాలలో ఒక్కరోజు పని చేయని వారితో ఏ విధంగా పాఠశాలలపై పెత్తనం చేయిస్తారని నిలదీశారు. సర్వీస్ రూల్స్ లేవని అడ్డదారులు వెతు కుతున్నారన్నారు. ఇప్పటికే పాఠశాల విద్య ప్రయోగాల పేరుతోపాడైందని.. ఈజీవో పాఠశాలలపె పెత్తనాన ప్రయత్నమేనని మండిపడ్డారు.

## బీసీలంతా కలిసి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

### టీడీపీ, జనసేన, బీజేపీ, కాంగ్రెస్ ప్రజా సంఘాల నాయకులు మండిపాటు

### వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డ బీసీ నేతలు




కొత్తపేట (చైతన్యరథం): వైసిపి ప్రభుత్వం హయాంలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని అఖిలపక్ష బీసీ నాయకులు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట ఆర్.ఎస్ బీసీ కన్వెన్షన్ హాల్‌లో గురువారం టిడిపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి అధ్యక్షతన అఖిలపక్ష బీసీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్‌రెడ్డి సుబ్రహ్మణ్యం తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు దక్కాల్సిన పథకాలను నీరు గార్చారన్నారు. బీసీలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన వైసీపీ ప్రభుత్వం వాటికి నిధులు కేటాయించలేదన్నారు.బీసీలపై అనేక దాడులు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు. టిడిపి ప్రభుత్వ హయాంలో బీసీలకు సముచిత స్థానం ఉండేదన్నారు. టిడిపి హయాంలో ప్రవేశపెట్టిన పలు పథకాల ద్వారా బీసీలు ఎంతో అభివృద్ధి సాధించారన్నారు. అన్ని విధాలగాను బీసీలకు అన్యాయం చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని బీసీలు అందరూ కలిసి గద్దె దింపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ నాయకులు కుడిపూడి సత్తిబాబు, పెచ్చెట్టి విజయలక్ష్మి, కాశినాద రామారావు,గుత్తుల సాయి, గంగ సూర్యనారాయణ,నాగిడి నాగేశ్వరరావు,పెంద్ర రమేష్, దాసరి వీరవెంకట సత్యనారాయణ, కుడుపూడి బుజ్జి, బిజెపి బీసీ నాయకులు ఇళ్ల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు కుడుపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



డబ్బులు తీసుకుని లోక్‌సభలో ప్రశ్నలు అడిగారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా లోక్‌సభ సభ్యత్వం రద్దయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆమె లోక్‌సభ సభ్యత్వం రద్దు చేయాలని లోక్‌సభ ఎథిక్స్ కమిటీ సిఫార్సు చేసింది. ఈ మేరకు మహువాపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టి రూపొందించిన నివేదికను ఎథిక్స్ కమిటీ గురువారం ఆమోదించింది.

భారతీయ జనతా పార్టీ ఎంపీ వినోద్ కుమార్ సోంకర్ నేతృత్వంలోని కమిటీ సమావేశమై ఈ నివేదికను ఆమోదించింది. కమిటీలోని ఆరుగురు సభ్యులు నివేదికను సమర్థించగా, నలుగురు వ్యతిరేకించారని సమావేశం అనంతరం సోంకర్ విలేకరులతో అన్నారు. తదుపరి చర్య కోసం నివేదికను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు పంపిస్తారు.

మహువా మొయిత్రాను బహిష్కరించాలన్న సిఫార్సుకు అనుకూలంగా ఆరుగురు సభ్యులు ఓటు వేయగా.. నలుగురు మాత్రం దాన్ని వ్యతిరేకించారు. మొయిత్రా చర్యలు అత్యంత అభ్యంతరకరం, అనైతికం, హేయమైనవని.. ఆమె నేరానికి పాల్పడిరదని చెబుతూ ఆమె సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఎథిక్స్ ప్యానెల్ సూచించింది. ఈ కమిటీ సిఫార్సును శుక్రవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు సమర్పించనున్నారు.

ప్రధాని మోదీని టార్గెట్ చేస్తూ, అదాని గ్రూపుపై ప్రశ్నలు సంధించేందుకు గాను మొయిత్రా.. వ్యాపారవేత్త దర్శన్ హిరానందాని నుంచి డబ్బులు, బహుమతులు తీసుకున్నారని బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే ఆరోపణలు చేశారు. తన పార్లమెంటరీ లాగిన్ వివరాల్ని సైతం హిరానందానితో పంచుకున్నారని, మొయిత్రాపై చర్యలు తీసుకోవాలని లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు ఆయన లేఖ రాశారు. తాను లాగిన్ వివరాలు తీసుకుంది నిజమేనని హిరానందాని అంగీకరిస్తూ సంతకం చేసిన ఓ అఫిడవిట్ కూడా తెరమీదకి వచ్చింది. డబ్బులు, బహుమతులు తీసుకున్నారనే ఆరోపణలను మొయిత్రా అంగీకరించలేదు కానీ.. తాను లాగిన్ వివరాలు ఇచ్చింది నిజమేనని ఒప్పుకున్నారు.

ఈ ఆరోపణల్ని సీరియస్‌గా తీసుకున్న పార్లమెంటరీ ఎథిక్స్ కమిటీ.. ఆమెపై విచారణ చేపట్టింది. ఇది వరకే ఒకసారి ఆమెను ప్రశ్నించింది. కేంద్ర హోం, విదేశీ వ్యవహారాలు, ఐటీ మంత్రిత్వ శాఖల నుంచి నివేదికలు తెప్పించుకొని.. మరింత లోతుగా విచారణ చేపట్టింది. ఈ విచారణలో భాగంగా.. దుబాయ్ నుంచి మొయిత్రా పార్లమెంటరీ అకౌంట్‌లో పలుసార్లు లాగిన్ అయినట్టు తేలింది. ఈ నేపథ్యంలోనే.. ఎథిక్స్ కమిటీ మొయిత్రాపై 500 పేజీలతో కూడిన నివేదికను సిద్ధం చేసింది. గురువారం మరోసారి సమావేశమైన ప్యానెల్.. ఆమెను బహిష్కరించాలన్న సిఫార్సుకు ఆమోదం తెలిపింది.



న్యూఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు రంగం సిద్ధమైంది. డిసెంబర్ 4 నుంచి శీతాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విటర్)లో వెల్లడించారు. డిసెంబర్ 22 వరకు సెలవులు మినహాయించి 15 రోజుల పాటు ఉభయసభలు సమావేశమవుతాయని ఆయన పేర్కొన్నారు.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత- 2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత- 2023, భారతీయ సాక్ష్య బిల్లు- 2023 లను తదుపరి పరిశీలన కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘానికి పంపిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన నివేదికలు ఇటీవల హోం మంత్రిత్వ శాఖకు అందాయి. తాజా సమావేశాల్లో వీటిపై చర్చించే అవకాశం ఉంది. ఐపీసీ, సీఆర్‌పీసీ, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో కేంద్రం ఈ బిల్లులను తీసుకొచ్చింది. వీటితోపాటు ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. శీతాకాల సమావేశాల్లో వీటిని ఓ కొలిక్కి తీసుకొచ్చే అవకాశం ఉంది.



పాట్నా: విద్య, ఉద్యోగ రంగాల్లో కల్పిస్తున్న రిజర్వేషన్లను ప్రస్తుతమున్న 50 శాతం నుంచి 65 శాతానికి పెంచుతూ బీహార్ ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుకు... రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోద ముద్ర వేసింది. ఈ రిజర్వేషన్ సవరణ బిల్లును గురువారం శాసనసభలో ప్రవేశపెట్టగా... సభ్యులు దీనికి ఆమోదం తెలిపారు. జనాభా నియంత్రణపై రాష్ట్ర ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో శాసనసభలో ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. వారి నిరసనల మధ్యే ఈ బిల్లును ప్రవేశపెట్టి మూజువాణి ఓటింగ్ చేపట్టారు. రిజర్వేషన్ల పెంపునకు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. గవర్నర్ సంతకం తర్వాత ఈ బిల్లు చట్టంగా మారనుంది. ఇటీవల రాష్ట్రంలో నిర్వహించిన కులగణనకు సంబంధించిన నివేదికను నీతీశ్ సర్కారు గత మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా సీఎం నీతీశ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. తాజా బిల్లుతో ఎస్సీలు, ఎస్టీలు, ఇతర వెనుకబడిన వర్గాలు, అణగారిన వర్గాల రిజర్వేషన్లు 50 శాతం నుంచి 65 శాతానికి పెరిగాయి.



ఢిల్లీ శివారు ప్రాంతంలో ప్రయాణికులతో వెళ్తున్న డబుల్ డెక్కర్ స్లీపర్ బస్సు మంటల్లో కాలిపోయింది. ఈ అగ్ని ప్రమాదంలో ఇద్దరు ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. మరో 29 మంది ప్రయాణికులకు కాలిన గాయాలయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీ శివారు ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. బుధవారం రాత్రి 8.30 గంటలకు గురుగ్రామ్-జైపూర్ హైవేలోని ఒక వంతెన సమీపంలో డబుల్ డెక్కర్ స్లీపర్ బస్సులో మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగసిపడగా దట్టంగా పొగలు వ్యాపించాయి. దీంతో రక్షించాలంటూ బస్సులోని ప్రయాణికులు హాహాకారాలు చేశారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది మూడు అగ్నిమాపక శకటాలతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చాలా శ్రమించి మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించినట్లు పోలీసులు తెలిపారు. కాలిన గాయాలైన 29 మందిని గురుగ్రామ్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. 30 నుంచి 50 శాతం మేర కాలిన గాయాలైన మిగతా ప్రయాణికుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు మంటల్లో బస్సు కాలిపోతున్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



మణిపూర్‌లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మొబైల్ ఇంటర్నెట్‌పై నిషేధాన్ని నవంబర్ 13వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు మణిపూర్ ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల జరిగిన కాల్పుల్లో 10 మంది గాయపడిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో మొబైల్ ఇంటర్నెట్ నిషేధాన్ని పొడిగిస్తున్న ట్లు ఉత్తర్వులు జారీ చేసింది. బిష్ణుపూర్, ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, కాంగ్ పోక్పి జిల్లాలో రెండు కమ్యూనిటీల మధ్య కాల్పులు జరుగుతున్నాయని మణిపూర్ డీజీపీ వెల్లడించారు. మరో ఇద్దరు వ్యక్తులు అదృశమయ్యారని, నలుగురు వ్యక్తులను గుర్తు తెలియని దుండగులు అపహరించారని తెలిపారు. దీంతో అక్కడ నిరసనలు వ్యక్తం అవుతున్నాయని పేర్కొన్నారు. హింసను ప్రేరేపించే చిత్రాలు, ద్వేషపూరిత ప్రసంగాలు, వీడియోలను వ్యతిరేక వ్యక్తులు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేసే అవకాశం ఉందని, దాంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని, అందుకే మొబైల్ ఇంటర్నెట్‌పై నిషేధం పొడిగించినట్లు పేర్కొన్నారు. మణిపూర్‌లో గత ఆరు నెలలుగా హింసాత్మక సంఘటనలు కొనసాగుతునే ఉన్నాయి. ఈ సంఘటనతో ఆ రాష్ట్రం ప్రభుత్వం మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. తాజాగా మణిపూర్ ప్రభుత్వం నాలుగు హిల్ జిల్లా ప్రధాన కార్యాలయాల్లో ఇంటర్నెట్ సేవలు పునరుద్ధరణ చేస్తున్నట్లు భద్రతా అధికారులు తెలిపారు. ఉఖ్రుల్, సేనాపతి, చందేల్ తో పాటు తమెంగ్‌లాంగ్ జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో ప్రయోగాత్మకంగా ఇంటర్నెట్ ఆంక్షలను ఎత్తివేసినట్లు ప్రభుత్వం తెలిపింది.

మణిపూర్ హైకోర్టు అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాల్లో మొబైల్ టవర్లను ప్రయోగాత్మకంగా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన తర్వాత ఈ చర్య వచ్చింది. మంగళవారం కూడా నాలుగు కొండ జిల్లా కేంద్రాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలు పునరుద్ధరించినట్లు అధికారులు వెల్లడించారు. ఇంటర్నెట్ సేవల పునరుద్ధరణ గురించి ఉఖ్రుల్ జిల్లా పరిపాలన అధికారిని అడిగినప్పుడు.. జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో కొన్ని ఎంపిక చేసిన మొబైల్ టవర్లు మాత్రమే యాక్టివేట్ చేయబడ్డాయి.. కానీ కనెక్టివిటీ పేలవంగా ఉంది. పునరుద్ధరణ ప్రయోగాత్మకంగా జరుగుతుందన్నారు.

గూఢచర్యం ఆరోపణలతో ఖతార్ కోర్టు 8 మంది ఇండియన్స్‌కు మరణ శిక్ష విధించిన విషయం విదితమే. అయితే ఆ తీర్పును వ్యతిరేకిస్తూ కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ అక్కడి కోర్టులో అప్పీల్ దాఖలు చేసినట్లు అధికారులు ఇవాళ తెలిపారు. గూఢచర్యం కేసులో 2022 ఆగస్టులో నిర్బంధించిన ఎనిమిది మంది మాజీ భారతీయ నావికాదళ సిబ్బందికి మరణశిక్ష విధిస్తూ ఖతార్‌లోని ఫస్ట్ ఇన్‌స్టాన్స్ కోర్టు అక్టోబర్‌లో తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు అనంతరం భారత ప్రభుత్వ ఏం చేయబోతోంది అన్నది చర్చనీయాంశంగా మారింది. వీరిలో విశాఖపట్నానికి చెందిన పాకాల సుగుణాకర్ కూడా ఉన్నారు. ఖతార్ తీర్పుతో భారత్ దిగ్భ్రాంతికి గురైందని, తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నదానిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని గతంలో విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. వారిని విడిపించేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కూడా బాధిత కుటుంబాలను కలిశారు. ఖతార్ అధికారులతో తాము టచ్ లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా న్యాయపరంగా కేసును ఎదుర్కునేందుకు అప్పీల్ దాఖలు చేసినట్లు వెల్లడించారు. కేసు సున్నితత్వాన్ని పరిగణలోకి తీసుకుని అనవసర వదంతులు సృష్టించవద్దని కోరారు.



తమిళనాడు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. కోయంబత్తూరు, తిరుపూర్, థేనీ, మధురై, దిండిగుల్ జిల్లాల్లో కుండపోత వర్షాలు పడుతున్నాయి. నీల్‌గిరి జిల్లాలోని ఐదు తాలుకాలను వర్షం ముంచెత్తింది. దాంతో ఈ జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు అధికారులు సెలవులు ప్రకటించాయి. రాబోయే 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.


రాజేష్ కిలారిపై రెక్కీ చేసిన
“కిరాయి కిల్లర్”
ఎవరు?
ఫ్యాక్షనిస్టా?
సుపారీ కిల్లరా?